

హైదరాబాద్ వార్త

"మీటర్" వెనుక మ్యాటర్..!

-విద్యుత్‌శాఖలో సిబ్బంది చేతివాటం..
-మీటర్లు కాలిపోతున్నాయంటూ గోల్‌మాల్
-దృష్టిసారించిన ఉన్నతాధికారులు

హైదరాబాద్, నవంబర్ 21,ప్రభాతవార్త: నగరంలో విద్యుత్‌శాఖలో సిబ్బంది చేతివాటం చూపుతున్నారు. శాఖ అనుమతి లేకుండా కొందరు మీటర్లు జారీ చేస్తున్నారు. మరికొందరు మీటర్లు కాలిపోయాయంటూ మార్చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి జేబులు నింపుకుంటున్నారు. ఇటీవల నగరంలోని మేడ్చల్ ప్రాంతంలోని ఒలైన్ మెన్ ఏకంగా కొంతమంది నుండి డబ్బులు తీసుకుని 20కిపైగా మీటర్లు కేటాయించాడు. అయితే వాటికి సర్వీస్ నెంబర్లు లేకపోవడంతో విద్యుత్‌శాఖ డీఈ చేపట్టిన తనిఖీల్లో గుర్తించారు. గ్రేటర్ జోన్ పరిధిలో తొమ్మిది సర్కిళ్లు ఉన్నాయి. విద్యుత్ కనెక్షన్లు ఎక్కువగా వచ్చే ప్రాంతాలు ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో కొంతమంది అధికారులు కింది స్థాయి సిబ్బంది, ప్రైవేట్ కాంట్రాక్టర్లను అవినీతికి ఉపయోగించుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. హయత్‌నగర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి ,మియాపూర్ హైదరాబాద్‌నగర్‌తోపాటు పలు ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వినియోగదారుల సమస్యలపరిష్కారానికి ఏర్పాటు చేసిన కస్టమర్ కేర్ (సీఎస్‌సీ) కొంతమంది మధ్యవర్తులు డబ్బులిస్తే ఎన్నిమీటర్లయినా ఇప్పిస్తామంటూ కనిపిస్తారు. విద్యుత్‌శాఖలో ప్రతి పనికి అధికారులు ఎస్టిమేషన్ వేయాల్సిందే.. దీన్ని సాకుగా చూపిస్తూ కొంతమంది అధికారులు ప్రైవేట్ కాంట్రాక్టర్ల దగ్గర నుండి 10-15శాతం కమీషన్ వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు.

కింది నుండిపైదాకా...

కిందినుండి పైదాకా ఇలా అందరికీ ఎంతోకొంత చెల్లించుకోవాల్సిందే..వినియోగదారులకు ఎంతో పారదర్శకంగా సేవలు అందించాల్సిన ఉద్యోగులు అక్రమ సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఉద్యోగుల కేడర్‌లోగా చేసే పనులు తీసుకునే కమీషన్లు విభజిస్తున్నారు. కొత్తలైన్ల పాతలైన్ల మార్పిడి (ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్లు ,సబ్‌స్టేషన్ల నిర్మాణం, కాంట్రాక్ట్ అవరేటర్ల నియామకం భూగర్భ కేబుల్ పనులు ఇలా ప్రతి పనికి ఒరేటు ఫిక్స్‌చేసుకుంటున్నారు.అంతేకాదు పనిచేసే ప్రాంతాలను ఫోకల్(ఆదాయం వచ్చే) నాన్‌ఫోకల్ (ఆదాయం అంతగా లేనివి) పోస్టులుగా విభజించి వాటిని దక్కించుకుంటున్నారు. విద్యుత్‌శాఖలో కొత్త మీటర్లు కేటాయించాలంటే సంబంధిత ఇంటి పత్రాలు, ఆధార్ కార్డ్, ఫోటోలతో సీఎస్‌సీవినియోగదారుల సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలి. అధికారులు పరిశీలించిన అన్ని పత్రాలు సరిగా ఉంటే విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసి కొత్తమీటర్ కేటాయించాలి. అయినా కొన్ని ప్రాంతాల్లో కొంతమంది అధికారులు ఎలాంటి పత్రాలు లేకుండానే కొత్త విద్యుత్‌కనెక్షన్లు మంజూరు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. కొత్తమీటర్ ప్యానెల్ బోర్డుల కోసం అడినంత ఇవ్వకపోతే ఇంటి పత్రాలు సరిగ్గా లేవని, జీహెచ్‌ఎంసీ నుండి అక్యూపెన్సీ సర్టిఫికెట్ జతచేయాలంటూ కొర్రీలు పెడుతూ మీటర్లు కోసం కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారు.

రోలింగ్ స్టాక్ మీటర్లతో విద్యుత్ సరఫరా..

విద్యుత్ మీటర్లు కాలిపోయినా,ట్రక్ అయినా వాటి స్థానంలో ఏర్పాటు చేసే మీటర్లను రోలింగ్ మీటర్లు అంటారు.విద్యుత్‌శాఖలోని ప్రతి డివిజన్ పరిధిలో 100- 150 మీటర్లు డిస్కం అందుబాటులో ఉంచుతోంది. ఈరోలింగ్ మీటర్లనే కొంతమంది సిబ్బంది తమకు ఆదాయ మార్గాలుగా మలుచుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. వీటిని బయటికి తీసుకెళ్ళే ముందు స్థానిక అధికారుల ఆమోదం తప్పనిసరిగా తీసుకోవాలి.అయితే కొంతమంది లైన్‌ఇన్స్‌పెక్టర్లు , లైన్‌మెన్లు అధికారుల అండతో రోలింగ్ మీటర్లనే సాధారణ మీటర్లుగా కేటాయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. రోలింగ్ మీటర్లకు ఎలాంటి నెంబర్లు లేకపోవడంతో డిస్కం దృష్టిలో అసలు ఈకనెక్షన్లు లెక్కకు వచ్చే అవకాశాలుండవు. దీంతో ఈమీటర్లతో గృహాల్లో విద్యుత్ సరఫరా వినియోగిస్తున్నా ప్రతినెలా బిల్లులు కూడా చెల్లించాల్సిన పని ఉండదని ఓఅధికారి తెలిపారు. రోలింగ్ మీటర్లతో విద్యుత్ సప్లై చేసే డిస్కంకు నష్టం వచ్చే అవకాశం ఉంటుందని సీనియర్ అధికారులు హెచ్చరిస్తున్నారు. రోలింగ్‌మీటర్లను ప్రతినెలా తనిఖీ చేయాల్సిన అధికారులు సైతం అటువైపు దృష్టిసారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

హైదరాబాద్ పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ

వాహ్ "హైదరాబాద్ "అనేలా...

☛రూ.149కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టిన జిహెచ్ఎంసి ☛ ఫ్లైఓవర్లు, ప్రధాన కూడళ్ల వద్ద కళాత్మక చిత్రాలు

హైదరాబాద్, నవంబర్ 21,ప్రభాతవార్త: నగర సుందరీకరణ లో భాగంగా జంక్షన్లు, ఫ్లైఓవర్లు, పార్కులు, వివిధ రకాల సుందరీకరణ పనులు చేపట్టేందుకు జీహెచ్ఎంసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. గ్రేటర్ హైదరాబాద్ లో చేపట్టిన పచ్చదనం లో అంతర్జాతీయ గ్రీన్ సిటీగా అవార్డు ను దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నగరంలో ప్రజలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించేందుకు వినూత్న పద్ధతిలో పచ్చదనం పెంపొందించడంలో గ్రేటర్ హైదరాబాద్‌లో ఫారెస్ట్ విస్తీర్ణం పెరిగినట్లుగా జాతీయంగా గుర్తింపు లభించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే సుందరీకరణ నగరంగా గ్రేటర్ హైదరాబాద్ ను తీర్చిదిద్దే క్రమంలో 6 జోన్‌లకు మొత్తం 149 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడంతో జిహెచ్ఎంసి కార్యరూపం దాల్చింది. ఈ నేప థ్యంలో ఫ్లై ఓవర్ల వద్ద కళాత్మక చిత్రలేఖనాలు, ముఖ్యంగా భావి తరాలను ప్రభావితం చేసే విధంగా కళాత్మకంగా తీర్చిదిద్దారు. ఫ్లై ఓవర్ పిల్లర్స్ కొన్ని చోట్ల ఉద్యానవన పెయింట్స్ వెరైటీ థీమ్స్ తో కళాత్మక చిత్రాలు వేశారు.

సెంట్రల్ మీడియం, జంక్షన్‌లలో శిల్పాలు, ఆకర్షించే ప్రత్యేక థీమ్‌లతో ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం ఆరు జోన్ల పరిధిలో 149.84 కోట్ల అంచనా వ్యయంతో 224 సుందరీకరణ పనులు చేపట్టగా అందులో రూ. 5.33 కోట్ల విలువ గల 15 పనులు పూర్తి కాగా మిగతా 209 పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. చిన్నారులకు, యువతకు స్ఫూర్తినిచ్చేలా సుందరీకరణ పనులు చేపట్టినట్లు పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

దారుల్ షిఫా ప్రభుత్వ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్,నవంబర్ 21,ప్రభాతవార్త: బహుదూర్‌పూరలోని దారుల్ షిఫా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా పాఠశాల ఆవరణలో మురికి నీరు నిల్వ ఉండకుండా వెంటనే తగు చర్యలు చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం బహాద్దూర్ పూర లోని దారుల్ షిఫా ప్రభుత్వ ఉన్నత ఉర్దూ మీడియం, ప్రభుత్వ బాలుర అంధుల ప్రాధమిక పాఠశాలను కలెక్టర్ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉర్దూ మీడియం పాఠశాలలో డ్రైనేజీ నీటి ద్వారా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఇఓ, డిప్యూటీ ఈఓ, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, ఈఈ ఐడిసి, హెచ్ఎండబ్ల్యూఎస్, తహసిల్దార్, పాఠశాల హెడ్మాస్టర్‌లు పాఠశాలను తనిఖీ చేసి పాఠశాలలు చేపట్ట వలసిన పనులను సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, చెట్లు తొలగించాలని, అమ్మ ఆదర్శ పాఠశాల అసంపూర్తి పనులు పూర్తిచేయాలని దానికి కావలసిన నిధుల గురించి ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు, డ్రైనేజ్ నీరు నిల్వ ఉండకుండా వారం రోజుల్లోగా పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం అంధుల పాఠ శాల సందర్శించి పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు అని తెలుసుకొని, పిల్లలతో మాట్లాడారు. సరిగా భోజనం ఇస్తున్నారా, బుక్స్ ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. ఉర్దూ మీడియం పాఠ శాలలో డ్రైనేజీ వాటర్ పాఠశాలలో రాకుండా వెంటనే తగు చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఈఓఆర్. రోహిణి, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ మేనేజర్ సయ్యద్ అబ్దుల్ జకీ, హెడ్మాస్టర్ మహమ్మద్ మసూద్దీన్ అహ్మద్, తహసిల్దార్ చంద్రశేఖర్, మహమ్మద్ సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో డ్రైనేజీని పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

యూసుఫ్‌గూడలో అగ్నిప్రమాదం..

-సకాలంలో స్పందించడంతో తప్పిన పెనుముప్పు..

యూసుఫ్‌గూడ, నవంబర్ 21 (ప్రభాతవార్త): నగరంలోని యూసుఫ్‌గూడ బస్తీలో హైదరాబాద్ రెస్టారెంట్ పక్కన గురువారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం..యూసుఫ్‌గూడ ప్రధాన రహదారిలో హైదరాబాద్ రెస్టారెంట్‌ను ఆనుకుని పెదనద టైర్ల దుకాణం ఉంది. గురువారం ఉదయం టైర్ల దుకాణంలోనుంచి అకస్మాత్తుగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో వెంటనే స్పందించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. సకాలంలో ఫైరింజన్ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు చుట్టుపక్కలకు వ్యాపించకుండా నిరోధించగలిగారు. పోలీసులు కూడా అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను నియంత్రించగలిగారు. షార్ట్ సర్క్యూట్ కారణమా మేదైనా కారణముందా అన్న విషయంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చుట్టుపక్కల వాణిజ్య సముదాయాలు, నివాసాలు ఉండడంతో స్థానికులు ముందు ఆందోళన చెందినా సకాలంలో ఫైరింజన్ వచ్చి మంటలను ఆర్పివేయడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

ఆర్‌టిఏ పేరుతో అక్రమంగా వసూళ్లు...పట్టుకున్న లారీ డ్రైవర్లు



ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న కాంక్రీట్ మిల్లర్ల యజమానులు, లారీ డ్రైవర్లు దృశ్యం.

ఉప్పల్, నవంబరు 21 ప్రభాతవార్త : ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు ఆర్‌టిఏ అధికారులమని చెబుతూ కాంక్రీట్ మిల్లర్ వాహనాల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ పలువురు వాహనదారులు గురువారం ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ పరిసర ప్రాంతాల్లోని ఉప్పల్, చిలుకానగర్, నారపల్లి, ఘట్‌కేసర్, మేడిపల్లి, జోడిమెట్ల, నాగోల్ తదితర ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కాంక్రీట్ మిల్లర్ వాహనాలను ఆపి ఇద్దరు వ్యక్తులు వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆర్‌టిఏ సార్ కారులో ఉన్నారంటూ డ్రైవర్ ప్రేమ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి వాహనదారులను అక్కడికి పంపిస్తారని, ఆర్‌టిఏగా చెప్పుకుంటున్న వ్యక్తి వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో గత కొద్ది రోజులుగా ఈ వ్యవహారం నడుస్తుందని, ఏడాది నుంచి తమ వద్ద నుంచి ప్రతి రోజు డబ్బులు వసూలు చేసినట్లు వారు పేర్కొంటున్నారు. కాగా ఆర్‌టిఏగా చెబుతున్న వ్యక్తి పరారీ కాగా, డ్రైవర్‌ను పట్టుకుని ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. పట్టుబడిన వ్యక్తి ప్రేమ్‌కుమార్‌రెడ్డి అని, డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని పోలీసులు తెలిపారు. మరో వ్యక్తి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. కాంక్రీట్ మిల్లర్ వాహనదారుల వద్ద సక్రమంగా కాగితాలు లేకపోవడం, అధిక లోడు ఉండడం వల్లే వారికి డబ్బులు ఇచ్చినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. దీనిపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాత కక్షలతో సంతోష్‌నగర్‌లో యువకుడి హత్య

సైదాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త: పాత కక్షల నేపథ్యంలో కొందరు యువకులు మరో యువకుడిపై దాడి చేయడంతో మృతి చెందిన సంఘటన సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎంబి హట్స్‌లో నివాసముండే మహ్మద్ మొహిత్ ఖాన్ (18) పండ్ల వాపారి. బుధవారం సాయంత్రం జరిగిన ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న అనంతరం తిరిగి ఇంటికి వెళ్తుండగా ఓవైసినగర్ కాలనీ వద్దకు రాగానే కొంతమంది యువకులు మొహిత్‌ఖాన్‌పై కత్తులతో దాడి చేశారు. అనంతరం నిందితులంతా అక్కడి నుంచి పరారయ్యారు. దాడిలో తీవ్ర గాయాలకు గురైన మొహిత్‌ఖాన్‌ను ఓవైసి ఆసుపత్రికి తరలించినప్పటికీ అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా పాత కక్షల నేపథ్యంలోనే మొహిత్‌ఖాన్‌పై దాడి జరిగిందని సమాచారం. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

ఘనంగా అంబర్‌పేట బొడ్రాయి పునఃప్రతిష్ఠ వేడుకలు

అంబర్‌పేట బొడ్రాయి పునర్‌ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త

అంబర్‌పేటలో బొడ్రాయి (నాభిశిల) వేడుకలు ఘనంగా జరిగాయి. ఇంటింటికి మామిడి తోరణాలతో అలకరించుకొని, గడప గడపకు పసుపు కుంకుమ దిద్దుకొని, కుటుంబ సమేతంగా బోనం సమర్పించుకున్నారు. అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు అంబర్‌పేటలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఏ వీధి చూసినా భక్తులు, బంధువులు, స్నేహితులతో కిక్కిరిశాయి.ఈ వేడుకల్లో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతం రావు, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, అంబర్‌పేట బొడ్రాయి పునర్ నిర్మాణ కమిటీ కన్వీనర్, బిజెపి సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్,కమిటీ ప్రతినిధులు కోటం అనిల్, అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడు వై.శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్‌గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వహణ కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, చీఫ్ అడ్వాయిజర్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్,వైస్‌చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ గిరిధర్‌గౌడ్,పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, యెడెల్లి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్‌కు ఇబ్బంది తలెత్తకుండా పోలీసులు వాహనాలను దారిమళ్లించారు.

యువతిని వేధిస్తున్న యువకుడిపై కేసు నమోదు

హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త

గతంలో ఉన్న పరిచయాన్ని అడ్డుగా పెట్టుకుని యువతిని వెంటపడి వేధిస్తుండడంతో పాటు ఆఫీసుకు వచ్చి అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్‌లోని ఓ చానెల్‌లో యాంకర్‌గా పనిచేస్తున్న యువతి(30)కి, హరీశ్ అనే వ్యక్తితో ఐదేళ్లుగా పరిచయం ఉంది. వారిద్దరూ గతంలో ప్రేమించుకున్నారు. అయితే ఏడాది క్రితం హరీశ్ వేరే అమ్మాయిని పెళ్లి చేసుకోవడంతో బాధిత యువతి అతడిని దూరం పెట్టింది. కాగా, గత కొన్ని రోజులుగా హరీశ్ బాధిత యువతికి ఫోన్లు చేస్తుండడంతో పాటు వెంటపడి వేధిస్తున్నాడు.తనతో మాట్లాడవద్దని యువతి చెప్పినా వినిపించుకోకుండా మూడురోజుల క్రితం నేరుగా ఆమె పనిచేస్తున్న ఆఫీసువద్దకు వచ్చాడు. మద్యం మత్తులో తీవ్ర పదజాలంతో ఆమెను అసభ్యకరంగా దూషించాడు. నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ ఫోన్లు చేస్తున్నాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని బాధిత యువతి ఇచ్చిన ఫిర్యాదుతో జూబ్లీహిల్స్ పోలీసులు నిందితుడిపై బీఎన్ఎస్ 78(2), 74,79 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

శిక్షణ పొందిన పోలీసులు నిజాయితీగా పని చేయాలి

-నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్

చార్మినార్,నవంబరు 21 ప్రభాతవార్త : పోలీస్ ఉద్యోగం పవిత్రమైన ఉద్యోగం అని పోలీసులు సమాజం కోసం శ్రమిస్తూ ఉండే సమయంలో వారికి కుటుంబ సభ్యులు సహకారం అన్ని విధాల ఉండాలని నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ అన్నారు.శిక్షణ పొందిన పోలీసులు అకుంఠిత దీక్షతో పని చేయాలని,అదేవిధంగా రాజ్యాంగం పట్ల విధేయత చూపటంతో పాటు నిజాయితీగా పని చేయాలని ఆయన తెలియజేశారు. పాతబస్తీ పెట్లాబూర్జు సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లో గురువారం జరిగిన దీక్షాంత్ పరేడ్ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.వివిధ జిల్లాలకు చెందిన ఎస్‌సిటిపిసి తొమ్మిది నెలలు పాటు సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సెట్లాబూర్జు, మెట్రో బ్యారక్ లెర్నింగ్ సెంటర్స్ బేగం పేట్,గోషామహల్‌లో శిక్షణ పొందిన 747 మంది కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ అభినంధించారు.747 మంది పాసింగ్ అవుట్ పరేడ్‌ను విజయవంతం చేసిన అందరికి, వారి కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వెంట్లలో రాణించిన శిక్షణార్దులకు ఆయన జ్ఞాపికలు అందజేశారు.అనంతరం పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ ప్రజల మాన ప్రాణాలు కాపాడటంలో కర్తవ్యాన్ని తప్పకుండ నెరవేర్చాలని ఆయన కోరారు.చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సర్వీస్ కాలం పూర్తి అయ్యే వరకు కట్టుబడితో ఉండి ఉద్యోగ నిర్వర్తన చేయాలని ఆయన తెలియశారు. సామర్ధ్యం,ఓపిక తప్పకుండ అలవరుచు కోవాలని అప్పుడు మన జీవితం ఎటువంటి ఆటంకాలు కలగకుండ సాఫీగా ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ డిసిపి రక్షిత కృష్ణమూర్తి,సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రినిపాల్ మద్దిపాటి శ్రీనివాస్ రావు,అడిషనల్ డిసిపిలు ఆనంద్,భాస్కర్‌తో పాటు పోలీస్ అధికారులు,శిక్షణ పూర్తి చేసిన కానిస్టేబుళ్ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ పరేడ్ నుంచి వందన స్వీకరిస్తున్న దృశ్యం

అంబర్ పేట్ పోలీస్ శిక్షణా కళాశాలలో దీక్షాంత్ పెరేడ్

సిబ్బందికి జ్ఞాపికను అందజేస్తున్న శికాగోయల్

హైదరాబాద్, నవంబర్ 21 ప్రభాతవార్త: అంబర్ పేట్ పోలీస్ శిక్షణా కళాశాలలో గురువారం ఘనంగా దీక్షాంత్ పెరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సిఐడి శికాగోయల్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం సవాళ్లతో కూడుకున్నదని ఇందుకోసం కొన్ని త్యాగాలు చేయాల్సి వస్తుందన్నారు. పోలీస్ ఉద్యోగానికి సమయం సందర్భాలు ఉండవని, అత్యవసరానికి ఏ సమయంలో అయినా విధులను హాజరు కావలసిందే అన్నారు. అందరితో కలిసి మెలిసి పనిచేయాల్సి ఉంటుందన్నారు. పోలీస్ యూనిఫాం ఎంతో క్రమ శిక్షణతో కూడినదన్నారు. యూనిఫాంను చూసి ప్రజలు గౌరవం ఇస్తారు దానిని కాపాడుకోవాలన్నారు. సీనియర్ అధికారులు అక్రమ కార్యకలాపాల్లో పాలుపంచుకొమ్మన్నప్పుడు తిరస్కరించే స్వేఛ్ఛ ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. అనంతరం పిటిసి ప్రిన్సిపల్ పి.మధుకర్ స్వామి మాట్లాడుతూ అంబర్ పేట్ ట్రెయినింగ్ సెంటర్‌లో 768 మంది అభ్యర్థులను శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పోలీస్ శక్షణా కళాశాల 1912లో నాటి నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ లక్డికాపూల్‌లో స్థాపించారని గుర్తు చేశారు. అనంతరం ఈ కశాశాలను 1939...40 సంవత్సరంలో అంబర్‌పేట్‌కు మార్చబడిందన్నారు. నేడు 2024 బ్యాచ్‌కు చెందిన సివిల్ కానిస్టేబుల్ ఆఫీసర్స్ 9నెలల పాటు శిక్షణనివ్వడం జరిగిందన్నారు.

ఏనాటికైనా సంప్రదాయ కళలే ఊరట కల్గిస్తాయి

-తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్

తోలుబొమ్మలాట ప్రదర్శనలో ఒక దృశ్యం

రవీంద్రభారతి, నవంబరు 21 ప్రభాతవార్త : నేడు మనం కాలంతో ఆధునికతతో పరుగులు పెట్టినా ఏనాటికైనా మన సంప్రదాయ కళలే మనకు ఊరట కలిగిస్తాయని, ఏదియేమైనా సంప్రదాయ కళలను ఆదరిస్తూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ 47వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వైభవోపేతంగా జరుగుతున్న 4రోజుల సంప్రదాయ కళల ఉత్సవం మూడవరోజు గురువారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తోలుబొమ్మలాటలు ఆహ్లాదకరంగా సాగాయి.అనంతరం ఉత్సవంలో ప్రదర్శనలిచ్చిన తోలుబొమ్మలాట కళాకారులను ఘనంగా సత్కరించి, కిన్నెర సంస్థ రఘురామ్‌ను ఎంతగానో అభినందించారు.

అంబర్‌పేటలో బిలాల్ టైగర్స్ క్రికెట్ టోర్నమెంట్

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త:
అంబర్‌పేట డివిజన్ వాటర్ వర్క్స్ గ్రౌండ్ లో నిర్వహించిన బిలాల్ టైగర్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ విజేతలకు ట్రోఫీ అందజేశారు. కార్పొరేటర్ రన్నర్ రప్‌కి ఫైనల్ మ్యాచ్ విజేతకి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానసికంగా, శారీరకంగా దృఢంగా, ఉండేందుకు తోడ్పడతాయని తెలియజేశారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న బిలాల్ టైగర్స్ నిర్వాహకులు సమీర్, ముక్రం, నవాజ్, సమీర్ పాషా, గౌస్ లని అభినందించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, ఆమనూరి సతీష్, అంబర్ పెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, మైనార్టీ నాయకులు షానూర్, జమీల్, అజార్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఒ.యూలో కాంగ్రెస్ కృతజ్ఞత సభ : మానవతారాయ్

కాంగ్రెస్ బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మానవతారాయ్

తార్నాక, నవంబర్ 21 ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది పూర్తి కాకముందే 60వేల ఉద్యోగాలను భర్తి చేసిన నిరుద్యోగ యువతలో నమ్మకం కల్గించిందని కాంగ్రెస్ నాయకులు మానవతా రాయ్ పేర్కొన్నారు. అందుకు కృతజ్ఞతగా డిసెంబర్ 18న ఒ.యూలో భహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు మానవతారాయ్ పేర్కొన్నారు. అందుకు సంభందించిన వాల్ పోస్టర్‌ను గురువారం ఆయన ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మణికొండలో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు : సీతారాం ధూళిపాళ్ల

- సమస్యలను కమిషనర్‌కు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

నార్సింగి, నవంబర్ 21 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల పేర్కొన్నారు. గురువారం మణికొండ మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ నాయకులు పర్యటించి పలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ్ల మాట్లాడుతూ డివైడర్‌పై, రోడ్లకు ఇరు వైపులా హరితహారంలో పెట్టిన మొక్కలకు సరిగ్గా నీరు పోయడం లేదని, ఈ నీరు పోసేందుకే ప్రత్యేక ఫండ్ ఉన్నా ఎందుకు నీరు పోయడం లేదని ప్రశ్నించారు. మొక్కలు నాటడంతోనే సరిపోదని, వాటిని పెంచడంపై మరింత శ్రద్ద పెట్టాలని అభిప్రాయపడ్డారు. అలాగే డివైడర్‌లపై ఏర్పాటు చేసిన ఫీజు బాక్సులన్నీ మూతల్లేకుండా ప్రమాదభరితంగా మారాయన్నారు. వీటి వలన చిన్న పిల్లలు, పశువుల ప్రాణాలకు ముప్పు ఉందని, వెంటనే వీటికి మూతలు ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణలో మణికొండ మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అనంతరం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ప్రతినిధుల బృందం గమనించిన సమస్యలను కమీషనర్ ప్రదీప్ కుమార్‌కు వివరించి, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్ నవీన్ కుమార్, నాయకులు లక్ష్మయ్య, ఉపేంద్రనాథ్‌రెడ్డి, యాలాల కిరణ్, ఆరీఫ్, జైరాం, శ్రీధర్, భాను తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సేవలో కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త
127 రంగారెడ్డి నగర్ డివిజన్ ఏపిహెచ్‌బి కాలనీలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి మానసిక ప్రశాంత, అష్టైశ్వర్యాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, దేవాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు ఆంజనేయులు, కృష్ణంరాజు, మువ్వా శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు ఎర్వ సాయి కిరణ్, సంక్షేమ సంఘం సభ్యులు రామచంద్రరావు, ధనుంజయ్ రావు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ చానల్ రీడర్‌కు వేధింపులు..

-జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు..

పంజగుట్ట, నవంబర్ 21 (ప్రభాతవార్త):
తనను మానశికంగా వేధించడమే కాకుండా తన ప్రైవసీకి భంగం కలిగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఓ యువకుడిపై న్యూస్‌ఛానల్ రీడర్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..జూబ్లీహిల్స్ ప్రాంతంలో గల ఓ ఛానల్ ఆఫీసులో ఓ యువతి న్యూస్‌రీడర్‌గా పనిచేసునతంది. గత ఐదేళ్ళ క్రితం హరీష్ అనే యువకుడు పరిచయం అయ్యాడు. గతేడాది హరీష్‌కు మరో యువతితో వివాహం జరగడంతో వీరిమధ్య మాటలు బంద్ ఐపోయాయి. అయితే ఈమధ్య హరీష్ తరచుగా తనను అనేకచోట్ల కలుసుకోవడానికి ప్రయత్నించడమే కాక, మద్యం మత్తులో తనను దుర్భాషలాడుతున్నాడని, తన ఆఫీసుకు వచ్చి తోటి సిబ్బంది ఎదుట అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని ఆమె పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండురోజుల క్రితం తన కార్యాలయానికి వచ్చిన హరీష్ మాట్లాడాలి కిందకు రావాలని చెప్పి లిఫ్ట్‌లో బలవంతంగా తోసి ఆమెపై చేయి చేసుకోవడమే కాకుండా కింద కారు రెడీగా ఉంచండి అంటూ తన స్నేహితులకు ఫోన్‌లో చెప్పడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. తాను తప్పించుకుని ఆఫీసులోకి వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ నుండి తనను ఫోన్‌లో వేధింపులకు గురి చేస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సర్వే నెంబర్ 186లో హద్దులను ఏర్పాటు చేయండి : బిజెపి శ్రేణులు

నిజాంపేట్, నవంబర్ 21, ప్రభాతవార్త
నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన భారతీయ జనతా పార్టీ నాయకులు బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్ ని గురువారం కలిసి గ్రేవీ యాడ్ స్థలానికి హద్దులను ఏర్పాటు చేయాలనీ వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం లేదా అధికారుల వైఫల్యం కారణాలు ఏదేమైనా గతంలో బాచుపల్లి మండలంలోని నిజాంపేట, ప్రగతి నగర్, బాచుపల్లి గ్రామాలకు గ్రేవీ యార్డ్ గురించి సర్వే నెంబర్ 186లో నిజాంపేటకు, బాచుపల్లికి మూడున్నర ఎకరాల చొప్పున అలాగే ప్రగతి నగర్ కి 3 ఎకరాలు మొత్తం 10 ఎకరాల స్థలాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. కానీ తదనంతర కాలంలో మూడు గ్రామాలు కలిసి మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడినప్పటికీ ఇప్పటి వరకు ప్రకటించినటువంటి గ్రేవి యార్డ్ సర్వే నెంబర్ 186 లో ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో దాదాపు 70 పైగా ఉన్న హిందూ జనాభాకు సరిపడే గ్రేవి యార్డ్ లేదు కానీ అదే ఇతర మతస్తులకు సంబంధించి గ్రేవీ యాడ్ స్థలంతో పాటుగా ఇదే సర్వే నెంబర్లులో మరో 2 ఎకరాలను ప్రార్థన


బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్‌కి వినతిపత్రం అందిస్తున్న బిజెపి శ్రేణులు

మందిరం కోసం ప్రకటించడం జరిగిందన్నారు. మేము ఇతర మతస్తుల మనోభావాలను గౌరవిస్తూ వారికి కేటాయించినటువంటి దాన్ని సమర్థిస్తూనే మెజార్టీ ప్రజలు ఉన్న హిందువులకు ప్రపోజ్ చేసిన గ్రేవీ యాడ్ స్థలానికి హద్దులను ఏర్పాటు చేయాలనీ, ఆ స్థలం కబ్జాలకు గురికాకుండా కంచెను నిర్మించాలని కొరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సనాతన ధర్మ ప్రతినిధులు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజంలో అత్యున్నతమైనది మత్స్యకారు వృత్తి : ఈటల రాజేందర్

హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త
మనిషి ఉన్నంతవరకు ప్రపంచంలో ఉండే వృత్తి మత్స్యకారు వృత్తి అని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ప్రపంచ మత్స్య దినోత్సవం వేడుకలు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడుతూ..'ముదిరాజ్, బంటు, ముత్తరాసి, గంగపుత్ర, బెస్త, గోండు ఇలా కులాల పేరు ఏదైనా ఉండొచ్చు కానీ నీళ్లని, చేపలు పట్టే వృత్తిని నమ్ముకుని బతికేవారు వీరంతా. కొన్ని వృత్తులు కనుమరుగవుతున్నాయి, . మానవాళికి, మానవ మనుగడుగు మనిషికి ఆహారాన్ని అందించేది నీరు, ఆ నీటిలో ఉండేదే మత్స్య సంపద. మనిషికి ఆరోగ్యాన్ని, ఎదుగుదలను, తెలివితేటలను ఇచ్చేది మత్స్య సంపద. కోటానుకోట్ల ప్రజలకు మంచి ఆహారాన్ని అందించే వారు మత్స్యకారులు. మత్స్యకారులుగా మన సమస్యలు, ఇంత జనాభా ఉన్నప్పటికీ రాజకీయపరంగా మమ్మల్ని ఏ పార్టీ కూడా ప్రోత్సహించడం లేదు, ఓట్లప్పుడు వాడుకోవడం తప్ప మనకు సపోర్ట్ చేయట్లేదు అనేది అక్షర సత్యం అన్నారు. ఇప్పుడు ఉన్న వారంతా కూడా స్వతహాగా ఎదిగిన వారే తప్ప ఎవరు గుర్తించినవారు కాదు. రాజకీయాల్లో ఎప్పుడూ నీ సొంత ఆలోచన ఉండాలి. మత్స్యకారులు చాలా మంది ఉన్నారు, మత్స్య సంపద కొన్ని లక్షల కోట్లు ఉందని కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో మత్స్య శాఖను ఏర్పాటు చేసి, వేల కోట్లు బడ్జెట్ ఆ శాఖకు కేటాయించారు. మొదటి సమావేశం అయిన తర్వాత దీని మీద సంపూర్ణ దృష్టి పెట్టి మన మత్స్యకారులకు సంపూర్ణమైన సపోర్ట్ ఇస్తానని హామీ ఇస్తున్నాను. ఢిల్లీ లో ఎన్డిఎఫ్స్ బోర్డ్ కు మీలో కొంతమందిని తీసుకెళ్తాను. సభ్యత్వాలు పాత సొసైటీ తీర్మానం చేస్తేనే ఇస్తా అనే పద్ధతి కాకుండా మత్స్య సంపదనే నమ్ముకొని బతికే వారికి ఎలాంటి నిబంధనలు లేకుండా సభ్యత్వం తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా అన్నారు. ఎల్ఎండి , మల్లన్న సాగర్ లో ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ పెడతా అంటే వాటిని ఆపటానికి ఎంతో స్ట్రగుల్ చేశాం.

ఇంత గొప్పగా తరలివచ్చి మత్స్యకారుల దినోత్సవం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర ముదిరాజ్ , ముదిరాజ్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

67వ వార్షికోత్సవ వేడుకలకు సిద్ధమైన ఇరిసెట్

తార్నాక, నవంబర్ 21 ప్రభాతవార్త:
సికింద్రాబాద్ తార్నాకలో ఉన్న ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ (ఇరిసెట్) ఎంతో మంది ఇంజనీర్లకు శిక్షణనిచ్చి ప్రపంచ వ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న ఇరిసెట్ 67 వ వార్షికోత్సవ వేడుకలను సిద్ధమైంది. ఈ నెల 24న వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. రైల్వే సిగ్నలింగ్ అండ్ టెలికమ్యూనికేషన్ రంగాల్లో శిక్షణ ఇవ్వడంలో ప్రత్యేకత కలిగిన భారీయ రైల్వేలోని ఎనిమిది కేంద్రీకృత శిక్షణా సంస్థల్లో ఇది ఒకటి. ఇందులో ఎంతో మంది ఇంజనీర్లను తయారుచేయడంలో శిక్షణ ఇవ్వడంతో ప్రత్యేక పాత్రపోషిస్తుంది. యూపిఎస్సీ, ఆర్ఆర్‌బిల ద్వార ఎంపికైన ఇంజనీర్లకు ఇందులో శిక్షణను ఇస్తారు. దాదాపు 6 నెలల పాటు సాగే శిక్షణలో రైల్వే సిగ్నలింగ్, రైలు కార్యకలాపాలలో భద్రత, ప్రయోగశాలలో ప్రయోగాత్మకంగా పలు ప్రాథమిక అంశాలకు ప్రాధాన్యతనిస్తోంది. రైల్వేలో ప్రవేశించిన సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్స్ సూపర్ వైజర్లు ప్రతి నాలుగు సంవత్స

తార్నాకలోని ఇరిసెట్ భవనం (ఫైల్)

రాలకు ఒక సారి రిఫ్రెషర్స్ కోర్సులను అభ్యసించవలిసి ఉంటుంది. అందులో భాగంగా ఈ సంస్థ క్యాంపస్‌లో దాదాపు 500 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంలో అన్ని వసతులను కల్పిస్తుంది. ఇందులో భాగంగా అవుట్ డోర్ సిగ్నలింగ్, ట్రైన్ డిటెక్షన్, ఎలక్ట్రికల్ సిగ్నలింగ్, ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్స్, బ్లాక్ సిగ్నలింగ్, టెలిఫోనీ, నెట్ వర్కింగ్ వంటి విభిన్న విభాగాల్లో 13 ప్రయోగశాలల్లో శిక్షణ ఇస్తారు.

23న విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్నాతకోత్సవం

-అతిథిగా హాజరుకానున్న ఎల్టీఐ మైండ్‌ట్రీ అధ్యక్షులు సుధీర్ చతుర్వేది

నిజాంపేట్, నవంబర్ 21, ప్రభాతవార్త
విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (వీజేఐఎం) 30వ స్నాతకోత్సవం ఈనెల 23వ తేదీన బాచుపల్లి క్యాంపస్‌లో నిర్వహించనున్నామని విజ్ఞాన జ్యోతి అధ్యక్షులు డీ.సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎల్టీఐ మైండ్‌ట్రీ అధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు సుధీర్ చతుర్వేది హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఆయన చేతుల మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు పతకాలు, బహుమతులు అందజేయనున్నామని తెలిపారు. స్నాతకోత్సవంలో విజ్ఞాన జ్యోతి ఉపాధ్యక్షుడు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కోడె దుర్గ ప్రసాద్, విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ కే హరిశ్చంద్ర ప్రసాద్, విజ్ఞాన జ్యోతి సొసైటీ సభ్యులు, కార్పొరేట్ రంగం నుంచి అతిథులు, విద్యావేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొననున్నారు.

భారతీయ సంస్కృతి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలి

-దేవనాథ రామానుజ జీయర్ స్వామి

ప్రారంభిస్తున్న దేవనాథ రామానుజ జీయర్ స్వామి తదితరులు

హైదరాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త:
భారతీయ సంస్కృతి సాంప్రదయాలను ప్రజల్లోకి తీసుకెళ్లుందుకు ప్రసారమాధ్యమాలు కృషి చేయాలని దేవనాథ రామానుజ జీయర్ స్వామిజీ అన్నారు. హిందూ ధర్మము, హిందూ ఆలయాల విశిష్టతలను తెలియజేసేందుకు శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తుడు, వ్యాపారవేత్త మణిదీప్ నూతనంగా ఏర్పాటుచేసిన నమః డిజిటల్ ఛానల్ లాంచ్ అయింది. సోమాజిగుడలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి హాజరై లోగోను, చానల్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తీసుకు వెళ్లేందుకు సామాజిక మాధ్యమా మరింత కృషి చేయాలని అన్నారు. కవలం భక్తి పరవశం అందించడం లక్ష్యంగా ఛానల్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి మాల్యాద్రి, వెల్లాల రామ్మోహన్, కాంగ్రెస్ నాయకుడు చిన్న శ్రీశైలం యాదవ్, కాచం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడతా : ధర్మపురి

నార్సింగి, నవంబర్ 21 ప్రభాతవార్త : ముదిరాజ్ కులస్థుల అభ్యున్నతి కోసం అహర్నిషలు కష్టపడుతానని వట్టినాగులపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మొద్దు ధర్మపురి ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామంలో తెలంగాణ మహాసభ ముదిరాజ్ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌ల జెండాను ఆవిష్కరించారు. అనంతరం ధర్మపురి మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థులు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో వెనుబడి ఉన్నారని తెలిపారు. జనాభాలో అగ్రభాగాన ఉన్నా పాలకుల నిర్లక్ష్య ధోరణి వలన అన్ని రంగాలలో ముదిరాజ్‌లు అణగదొక్కబడ్డారన్నారు. ఇప్పుడిప్పుడే ముదిరాజ్‌లు ఏకం అవుతున్నారని, ప్రతీ ముదిరాజ్ బిడ్డను ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఓట్లను దండుకునేందుకు మాత్రమే ముదిరాజ్‌లను వాడుకున్నారని, గద్దెనెక్కిన తరువాత ఆశించిన అవకాశాలు ఇవ్వకుండా పక్కన పెట్టేయడం వలన వెనుకబడిపోయామన్నారు. ఇక నుంచి ఐక్యంగా ఉండి మా జనాభా దామాషా ప్రకారం మాకు అవకాశాలు కల్పించాలని పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాల్‌రాజ్ ముదిరాజ్, గండయ్య ముదిరాజ్, రాజు ముదిరాజ్, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు బుదాల అరుణ్ కుమార్ ముదిరాజ్, విఠల్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకుంట కట్టపై సుందరీకరణ పనులను పరిశీలించిన రాజేందర్‌రెడ్డి

హైదర్షాకోట్‌లోని ఎర్రకుంట కట్టపై సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న బండ్లగూడ కార్పొరేషన్ డిప్యూటీ చైర్మన్

నార్సింగి, నవంబర్ 21 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ హైదర్షాకోట్ ఎర్రకుంట కట్టపై జరుగుతున్న సుందరీకరణ పనులను గురువారం డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రకుంట కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా మారుస్తున్నామని వివరించారు. పాదచారుల కోసం ప్రత్యేక వాకింగ్ ట్రాక్, విశ్రాంతి మండపం, చూడగానే మనస్సును దోచే రకరకాల పూల మొక్కలు, చిన్నారులకు ఆట వస్తువులు వంటివి ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. అతి త్వరలోనే ఈ పనులు పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ కట్టపై ఉదయం, సాయంత్రం వచ్చి ఉపశమనం పొందేలా, ప్రకృతిని ఆస్వాదించేలా, ఆనందపరవశులయ్యేలా పనులు చేపడుతున్నామని తెలిపారు. సుందరీకరణ పనులు మరింత వేగంగా చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళతప్పిన గోపిచెరువు-గుర్రపుడెక్కతో కళావిహీనం

శేరిలింగంపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త
జలకళను సంతరించుకుని నిత్యం కళకళలాడే చాకలిచెరువు కాలక్రమేణా కళతప్పుతోంది.. శేరిలింగంపల్లిడివిజన్‌కు మణిహారంలా..శోభాయామానంగా మెరిసే చెరువు గుర్రపుడెక్కతో నిండి జీవం కోల్పోతోంది. పాలకుల అలక్ష్యం, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వెరసి జలసిరుల చాకలిచెరువు నిర్జీవమై వెలవెలబోతోంది. ఒకవైపు దోమలు.. మరోవైపు కుళ్లికంపుకొడుతూ చెరువు పరిసరాలు దుర్గందపూరితమయ్యాయి. శేరిలింగంపల్లి డివిజన్‌లోని గోపిచెరువు, చాకలిచెరువు గతంలో నీటి సంపదతో ఓ వెలుగువెలిగింది. చెరువు చుట్టుపక్కల ప్రాంతాలైన ఆదర్శనగర్, నెహ్రూనగర్, సురభి కాలనీ, పాపిరెడ్డి నగర్ కాలనీ, లింగంపల్లి, రాజీవ్‌గృహకల్ప వంటి కాలనీలకు ప్రధానమైన నీటి వనరులను అందించేకల్పతరువుగా ఉండేది. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పడగనీడలో చెరువులు కనుమరుగవుతున్న నేపథ్యంలో చాకలిచెరువు గత వైభవాన్ని కోల్పోయింది. చెరువు మొత్తం గుర్రపుడెక్కతో పూడిపోవడంతో దోమల విజృంభణ తారాస్థాయికి చేరుకుంది. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల మురికివాడల్లో డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు విస్తరించటం పరిపాటిగా మారింది. తరచూ పాపిరెడ్డినగర్ కాలనీ, రాజీవ్‌గృహకల్ప, నెహ్రూనగర్, ఆదర్శనగర్ కాలనీ వాసులు పలు సీజనల్ వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌కు, అధికారులకు పలుమార్లు పాపిరెడ్డినగర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మదర్ సేవాసమితి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ఫిర్యాదు చేయటంతో స్వయంగా స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ రంగంలోకి దిగినా ఇంకా సమస్య మాత్రం ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్నచందంగా ఉండటంపై స్థానికంగా అసంతృప్తి వ్యక్తమవుతుంది.

చెరువును రక్షించండి: బద్దం కొండల్‌రెడ్డి

శేరిలింగంపల్లి డివిజన్‌పరిధిలోని గోపిచెరువు, చాకలిచెరువులలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించి చెరువులను పరిరక్షించాలని పాపిరెడ్డినగర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. గోపిచెరువులో ఇటీవల గుర్రపుడెక్కను కొంచెం మాత్రమే తొలగించినా మిగతాది తీయకపోవడంతో దోమలు పెరిగి అటువైపుగా వెళ్లే వాహనదారులపై గుంపులుగా దాడులు చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులలో గుర్రపుడెక్క తొలగింపు ప్రక్రియను అధికారులు, నాయకులకు ఒక కమిషన్ తెచ్చిపెట్టే సాధనంగా వాడుకుంటున్నారే తప్ప ప్రజా సమస్యపై చిత్తశుద్ధితో పనిచేయటం లేదని సంబంధిత అధికారులపై నిప్పులు చెరిగారు. గుర్రపుడెక్కను తీసే విషయంలో సమగ్రమైన విచారణ

చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్క

కూడా చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా చాకలి చెరువులో కూడా చాలా రోజుల నుంచి గుర్రపుడెక్క తీసే పనులు చేస్తున్నారని, కాని ఇంతవరకు కాలేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా వెస్ట్‌జోన్ కమిషనర్, శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటి కమిషనర్, అధికారులు దృష్టిసారించాలని ఆయన కోరారు.

గుర్రపుడెక్క తొలగింపుకు రాగం చొరవ

శేరిలింగంపల్లి డివిజన్‌లో గల చాకలిచెరువులో అత్యధిక ంగా పెరిగిన గుర్రపుడెక్కను తొలగించాలని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నేరుగా రంగంలోనికి దిగారు. సర్కిల్ ఎంటమాలజీ ఏఈ కిరణ్‌తో కలిసి చెరువును పరిశీలించారు. చెరువులో దట్టంగా పెరిగిన గుర్రపుడెక్కతో దోమలు విజృంభించటం, దోమల లార్వా అధికంగా పెరటం గమనించిన కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ దోమల నివారణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు గుర్రపుడెక్క తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. అప్పటికప్పుడే చెరువులో గుర్రపుడెక్కను చెరువులోనుంచి తొలగించేందుకు మిషనరీని రప్పించి అధికారుల పర్యవేక్షణలో పనులకు శ్రీకారం చుట్టారు. చాకలిచెరువులో గుర్రపుడెక్క పెరిగిపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, చెరువుతో పాటు ప్రజలను కాపాడుకుంటామని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, అదే విధంగా విపరీతంగా చెరువులో పెరిగిన గుర్రపు డెక్కను కూడా ప్రత్యేకంగా మిషనరీని రప్పించి తొలగింపు పనులను నిర్వహిస్తున్నామన్నారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఉండేందుకు గాను లార్వా దశలోనే దోమలను నిర్మూలించేందుకు చెరువులో స్ప్రే చేయిస్తున్నామన్నారు. స్థానికులు తమ చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఏలాంటి వైరల్ ఇన్ఫెక్షన్లు రాకుండా నివారించుకోవచ్చని ఆయన సూచించారు.

అక్రమ నిర్మాణాలు ఆపండి : పాలబిందెల శ్రీనివాస్

నిజాంపేట్, నవంబర్ 21, ప్రభాతవార్త
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను, అక్రమంగా రోడ్డు అక్రమనలను ఆపాలని కోరుతూ గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ.షబీర్‌అలీకి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చుసిన అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. బి+2 పర్మిషన్ తీసుకొని బి+4, బి+5 బహుళ అంతస్థులు కడుతున్నారని అన్నారు. నిజాంపేట్ 90,94లో కూడా ఇలాంటి నిర్మాణాలు అనేకం జరిగాయని అప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ రావు వీటీపై దృష్టిలో పెట్టకుండా ఆ అధికారం మా చేతుల్లో లేదని చేతులు ఏత్తేశారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే ఆదునుగా అక్కడి బిల్డర్లు రోడ్డును కూడా వదలకుండా రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు. అలాగే ఇక్కడ నిజాంపేట్లో కబ్జాలకు ప్రధాన కారణం సర్వే నెంబర్లో స్థలం, అంటే పొజిషన్ ఒకటి వుంటాది, డాక్యుమెంట్స్ ఒకటి ఉంటాయి. ఆ రెండు కలిపి కబ్జాలు చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాల ప్రక్కన ప్రవేటు స్థలం ఉంటుంది. ఆ సర్వే నెంబర్ వేసి దర్జాగా కబ్జా చేస్తున్నారు. దీనిపై హైడ్రా దృష్టిలో వుందని అన్నారు. అలాగే

మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ.షబీర్‌అలీకి వినతిపత్రం అందిస్తున్న పాలబిందెల శ్రీనివాస్

ప్రగతి నగర్ సాయి కీర్తి లేఔట్ అనుకోని వున్నా రోడ్డును పూర్తిగా ఆక్రమించి అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారు. పై వాటి పై మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేస్తే గతంలో వచ్చి కూల్చివేశారు. ఇప్పుడు ఏ కమిషనర్, అధికారులు స్థిరంగా లేకపోవడంతో కబ్జాదారులు ఇదే ఆదునుగా కబ్జాలకు పాల్పడుతున్నారు. కనుక వీటిని వెంటనే తొలిగించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రతిగటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశీ యాదయ్య, చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ జూలాజికల్ పార్కుకు ఐదవ సారి ఐఎస్ఓ సర్టిఫికెట్

చార్మినార్, నవంబరు 21 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కు ఐదవసారి ఐఎస్ఓ సర్టిఫికెట్‌సాధించింది. ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ (ఐఎస్ఓ) హెచ్‌వైఎంకు చెందిన ప్రతినిధులు నెహ్రూ జూలాజికల్ పార్కును సందర్శించారు. నెహ్రూ జూలాజికల్ పార్కులోని పరిశుభ్రత, రికార్డులు, జూపార్కును సందర్శించటానికి వస్తున్న పర్యాటకులు కోసం కల్పించిన సౌకర్యాలు, జూపార్కులోని జంతువుల పరిరక్షణ కోసం తీసుకున్న జాగ్రత్తలతో పాటు పలు అంశాలను పరిశీలించిన అనంతరం హెచ్‌వైఎం బృందం 2024--25 సంవత్సరానికి జూ పార్కును ఐఎస్ఓ సర్టిఫికెట్‌కు ఎంపిక చేసింది. కాగా జూ పార్కులో గురువారం జరిగిన కార్యక్రమంలో హెచ్‌వైఎం మేనేజింగ్ డైరెక్టర్ ఎ.శివయ్య (ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ పివిటి లిమిటెడ్ హైదరాబాద్) తెలంగాణ జూ పార్కుల డైరెక్టర్ డాక్టర్. ఎస్.సునీల్ హీరామత్, జూపార్కు

తెలంగాణ జూ పార్కుల డైరెక్టర్ డాక్టర్.ఎస్.సునీల్ హీరామత్, జూపార్కు క్యూరేటర్ జె.వసంతకు ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను ప్రధానం చేస్తున్న హెచ్‌వైఎం ఎండి ఎ.శివయ్య

క్యూరేటర్ జె.వసంతకు ఐఎస్ఓ (9001:2015) 2024--25 సర్టిఫికెట్‌ను ప్రధానం చేశారు. నెహ్రూ జూలాజికల్ పార్కుకు వరుసగా ఐదవ సారి ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించటం పట్ల జూపార్కుకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

నేత్రపర్వం మాంధాత చరిత్ర తాత్విక నాటకం

నాంపల్లి, నవంబరు 21 ప్రభాతవార్త : జనపదం థియేటర్ రిపర్టరి ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మాంధాత చరిత్ర తాత్విక నాటకం నేత్రపర్వంగా ప్రదర్శింపబడింది. గత 40 సంవత్సరాలు ఆధునికానంతర నాటకాలను దేశవ్యాప్తంగా ప్రదర్శిస్తున్న జనపదం నాటక రిపర్టరి ఈ అద్భుతమైన నాటకాన్ని 20మంది నటీనటులతో ప్రఖ్యాత తెలంగాణ జానపద చిందుయక్షగాన శైలిలో ప్రదర్శించడం విశేషం. చెర్విరాల బాగయ్య రచించిన ఈ నాటకాన్ని ప్రముఖ యక్షగాన గురువు చిందులశ్యాం, ప్రముఖకవి, నటుడు, దర్శకుడు శ్రీనివాస్ దెంచనాల దర్శకత్వంలో ప్రదర్శించారు. శ్రీరామచంద్రుడికి ఎన్నో సంవత్సరాల ముందు ఆయన వంశానికి చెందిన మాంధాత మహారాజుకు, ఆయన ప్రత్యర్థి మహిళారూపంలోని విధి నాంచారికి జరిగిన సంఘర్షణలో విడిపోవడం, రాజు గెలవడం ప్రేక్షకుడిలో తాత్విక ప్రశ్నల్ని రేకెత్తించింది ఈ నాటకం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు, తెలంగాణ శాసనమండలి సభ్యుడు సిరికొండ మధుసూదనాచారి, సంస్థ వ్యవస్థాపకుడు దెంచనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

భారీగా హవాలా నగదు పట్టివేత..ముగ్గురు అరెస్టు

హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త : కోఠిలో భారీగా హవాలా నగదు పట్టుబడింది. గురువారం కోఠిలోని గుజరాతీ గల్లీలో ముగ్గురు వ్యక్తులు యాక్టివా బైక్‌పై ఓ బ్యాగ్ లో రూ.22 లక్షల నగదును తరలిస్తుండగా పట్టుకున్నారు సుల్తాన్‌బజార్ పోలీసులు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి దగ్గరర నుండి ఒక యాక్టివాతో పాటు 22 లక్షల నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. సీజ్ చేసిన నగదును ఇన్కామ్ టాక్స్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

హైటెన్షన్ వైర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలి

-డిప్యూటీ సీఎంకు వినతి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తార్నాక, నవంబర్ 21 ప్రభాతవార్త:
సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆదం సంతోష్ కుమార్ ఆదేశాలమేరకు డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు గాంధీ భవన్‌లో డివిజన్ కాంగ్రెస్ శ్రుణులు గురువారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గాంధీ భవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జీడీ అమర్ నాథ్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు బ్రహ్మజీ కాలనీ వసులతో కలిసి హైటెన్షన్ వైర్ల సమస్యపై వివరించా రు. గత 50 సంవత్సరాలుగా కాలనీలో హైటెన్షన్ వైర్ల సమస్యపై వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు దుర్గయ్య, బాల్‌రాజ్, రమేష్ కుమార్, శ్రీనివాస్, హనుమంతు, శశాంక్, పవన్‌కుమార్, గోపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు గంగపుత్రులు ఐకమత్యంగా ఉండాలి : డాక్టర్ రఘు

వేదికపై పాల్గొన్న దేశబోయిన రఘు తదితరులు

సికింద్రాబాద్, నవంబర్ 21 ప్రభాతవార్త: ఐకమత్యంగా ఉన్నప్పుడే గంగపుత్రులు తమ హక్కులను సాధించుకోగలుగుతారని ప్రముఖ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేశబోయిన రఘు అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా వేడుకలను వారాసిగూడలో గంగపుత్ర స్థానిక సొసైటీ సంఘం, రాష్ట్ర గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ముందుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ గంగపుత్రులు అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. కలిసికట్టుగా ఉండి పోరాడినప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించుకోగలుగుతామని చెప్పారు. ప్రతి సంవత్సరం నవంబర్ 21న గంగపుత్ర జెండా ఆవిష్కరించి వేడుకలను జరుపుకోవడంతో పాటు భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు కైరంకొండ సత్యనారాయణ, చల్లూరు సంజీవ్‌కుమార్, కూర శంకరయ్య, పారుపల్లి నరహరి, పాశ సత్యనారాయణ, పూస రాజ్‌కుమార్, చల్లూరు మల్లేశం, అంబటి రమేష్, ముద్దగడ శివ తదితరులు పాల్గొన్నారు.

మినీ ఫంక్షన్ హాల్తో పేద ప్రజలకు ఎంతో మేలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

బోయిన్‌పల్లిలో మినీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 21 ప్రభాతవార్త: పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు శుభకార్యాలు జరుపుకునేందుకు మినీ ఫంక్షన్ హాల్స్ ఎంతో ఉపయోగపడుతాయని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. చిన్న తోకట్టహనుమాన్ దేవాలయం వద్ద సీనియర్ కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాంక్వెట్ మినీ ఫంక్షన్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. సామాన్య, మధ్య తరగతి వర్గాలు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు మినీ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ నారాయణ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జంపన ప్రతాప్, జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, నాయకులు బానుక మల్లికార్జున్, ప్రవీణ్ యాదవ్, టింకూ గౌడ్, సదానంద్ గౌడ్, తేజోపాల్, జె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

అడ్డగుట్ట, నవంబర్ 21 ప్రభాతవార్త: నార్త్ లాలాగూడ ఇంద్రనగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని లక్ష్మీప్రసన్న గురువారం పరిశీలించారు. అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అలాగే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ పద్మలత, ఏఈ అశోక్‌తివారి, నేతలు లింగాని శ్రీనివాస్, సత్యగౌడ్, దాసరి శ్రీనివాస్, అశోక్, గోనె రమేష్, హన్మంతు, వెంకటేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైనది

-జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్

చిక్కడపల్లి నవంబర్ 20,ప్రభాతవార్త : న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైందని సిటీ సివిల్ కోర్టు 20వ జూనియర్ సివిల్ జడ్జి కే.సాయి కిరణ్ అన్నారు. గురువారం బాగ్లింగంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో లా విద్యార్థిని విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం జ్ఞానాన్ని అభివృద్ధి పెంచుకుంటూ సాంకేతిక సదుపాయాల సహకారంతో న్యాయ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు అంతర్గతంగా ఉన్న విద్యుత్ తో పాటు ఇతర విషయాలపై ఆసక్తిని కనబరచాలని అన్నారు ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక యాదవ్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నిరంతరం నూతన విషయాలను తెలుసుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ జి సరోజ, డైరెక్టర్ ప్రొఫెసర్ వై విష్ణు ప్రియ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ సృజన, టీవీఎస్ శైలజ, ఎం వైష్ణవి, డైరెక్టర్, ప్రిన్సిపల్, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

స్పీకర్ ప్రసాద్‌రావుకు ఘన స్వాగతం పలికిన ముప్పిడి గోపాల్



అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కు రావ్‌కు అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ నేత ముప్పిడి గోపాల్ తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 21 ప్రభాతవార్త: రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావ్, రాజ్య సభ సభ్యులు ఎం.అనీల్ కుమార్ యాదవ్‌లు విదేశీ పర్యటన ముగించుకొని గురువారం హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా బోయిన్‌పల్లి మార్కెట్ తొలి చైర్మన్, కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ముప్పిడి గోపాల్ వారికి ఘన సస్వాగతం పలికి పూలమాలలు వేససి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నేత నరేశ్, ట్రసస్టు మెంబర్లు హన్మంత్ రావ్,సాయికుమార్, వేణుగోపాల్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై రాష్ట్రంలో ఆర్డినెన్స్ జారీ చేయాలి

మాదిగ ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్లో బిల్లు ఆమోదం చేయాలని దీక్ష చేపట్టిన మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ మాదిగ

హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త

మాదిగ ఎస్సీ వర్గీకరణ కై ఆర్టికల్ 341 ని సవరిస్తూ పార్లమెంట్లో బిల్లు ఆమోదం చేయాలని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం బర్కత్‌పురలోని సామాజిక భవన్ మహా కూటమి రాష్ట్ర కార్యాలయంలో ఆయన దండోరా ధర్మపోరాట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టుగా తీర్పును గౌరవిస్తూ రాష్ట్రంలో ఆర్డినెన్స్ జారీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు అమలు పరిచే వరకు, ఈ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని తెలిపారు. కాగా, మహా కూటమి చైర్మన్ పోకల కిరణ్ మాదిగ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు పలు సంఘాలు సంఘీభావం తెలిపారు. 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం సీనియర్ నాయకులు బాలకిషన్ రావు, కేంద్ర కార్మిక సంఘం అధ్యక్షులు గొల్లపల్లి దయానంద్, మాదిగ సంఘాల మహాకూటమి ప్రధాన సలహాదారులు సంగీతం రాజలింగం, విశ్వజన కళామండలి అధ్యక్షులు మాస్టర్ జీ, ఐఎన్‌టియు జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, తీలిసీ చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, తెలంగాణ చర్మకారుల జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్, దళిత క్రైస్తవ ఐక్యవేదిక జాతీయ సలహాదారులు బిషప్ స్వామి దాస్, జాతీయ అధ్యక్షుడు ఆర్ మోజేష్, మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సనవుల్లా ఖాన్, బీసీ సంఘం దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పుట్ట జంగన్న గౌడ్, మోసి సమగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ ప్రేమ్ రాజ్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు లింగయ్య, ఎమ్మార్పీఎస్(ళిళి) జాతీయ అధ్యక్షులు రాయకంటి రామదాసు మాదిగ, అధ్యక్షులు మహా కూటమి తెలుగు రాష్ట్రాల ఇంచార్జ్ సింగిరెడ్డి పరమేష్ మాదిగ, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సుజియ, యాదవ సంఘం అధ్యక్షులు మహేష్ యాదవ్ , దళిత సంఘాల జేఏసి అధ్యక్షులు సుధాకర్ మాదిగ, సంఘీభావం తెలిపారు.

పెన్షన్‌లైన్‌లో ఘనంగా షరీఫ్ వేడుకలు

1వ వార్డు పెన్షన్‌లైన్‌లో ప్రార్థనలు చేస్తున్న జంపన ప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 21 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 1వ వార్డు పెన్షన్‌లైన్ ఖాదర్ జెండా ఇంతే జామియా కమిటీ ఆధ్వర్యంలో హజ్రత్ సయ్యద్ హసన్ దులేషాఖాద్రి 375వ షరీఫ్ వేడుకలు ముస్లిం బోర్డు స్మశాన వాటికలో జరిగాయి. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు జాఫర్ హుస్సైన్, షేక్ జావిద్, అబ్దుల్ ఖలీమ్, షాదీజ్, సయ్యద్ అవాయిజ్, రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

లోకమంతన్ ప్రదర్శనను ప్రారంభించిన కొంతం దీపిక

కంటోన్మెంట్, నవంబర్ 21 ప్రభాతవార్త: హైటెక్ సిటీలోని శిల్పారామంలో తలపెట్టిన లోకమంతన్ భాగ్యనగర్ 2024 ప్రదర్శనకు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన వారికి స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన లోకమంతన్ ప్రదర్శనను మోండాడివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ప్రారంభించారు.

స్కూల్‌కి వెళ్ళిన విద్యార్థులు అదృశ్యం

హైదరాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త

స్కూలుకు వెళ్లిన విద్యార్థులు అదృష్టమైన సంఘటన కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న లక్ష్మీదుర్గ (13) హారిక (13) లు రోజువారి మాదిరిగానే ఇంటి నుంచి స్కూలుకు వెళ్లిన వీరు సాయంత్రం స్కూల్ విడ్చటానికి బయటకు వచ్చి సమీపంలో ఉన్న భవనంలో బట్టలు మార్చుకొని అక్కడి నుంచి అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. కాగా వారు సూర్యలంక బీచ్‌లో ఉన్నట్లుగా పోలీసులు గుర్తించి వారిని హైదరాబాద్ తీసుకొస్తున్నట్లుగా పోలీసులు తెలుపుతున్నారు.

గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకురావాలి

-జిల్లా జాయింట్ కలెక్టర్ పళని కదిరివన్

చిక్కడపల్లి నవంబర్ 20,ప్రభాతవార్త : గ్రంథాలయాలను పాఠకులకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి జరగాలని హైదరాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ పళని కదిరివన్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా చిక్కడపల్లిలో హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ ముగింపు కార్యక్రమం నగర గ్రంథాలయ కార్యదర్శి పి.పద్మజ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన పళని కదిరివన్ మాట్లాడారు గ్రంథాలయ మాజీ ఉద్యోగుల సంఘం నాయకులు కొక్కుల దేవేందర్, తుమ్మ సత్యనారాయణ, ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు చాగంటి అయోధ్య, కార్యదర్శి బొల్లం మహేందర్, వరప్రసాద్ అభివృద్ధి కమిటీ సభ్యులు నరేందర్, మహేష్, కృష్ణారెడ్డి, చిత్రకళా వెంకటేశ్వర్ రెడ్డి, అవినాష్, వెంకటేష్ యాదవ్, సుభేష్, కుమార్, శ్రీనివాస్, మహేష్, శంకర్ హరిబాబు, హరి శంకర్ , మహేష్ , జంగారెడ్డి, జానకి రాములు, విశ్వనాథం,జగన్మోహన్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, బుచ్చయ్య, నాగేశ్వరరావు, వెంకటయ్య, హరిబాబు, శ్రీనివాసు ఫ్ యాదిరెడ్డి, యాదగిరి, రమేష్, వెంకటాచారి, కళ్ళు జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఎంవో నుండి బిజెపి నేత కేశబోయిన శ్రీధర్‌కు ఫోన్‌కాల్

హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త

బిజెపి సెంట్రల్ జిల్లా ఓబిసి జనరల్ సెక్రటరీ కేశబోయిన శ్రీధర్‌కు పిఎంవో కార్యాలయం నుండి కాల్ రావడం జరిగింది. ఈ విషయంపై కేశబోయిన శ్రీధర్ ఒక ప్రకటన విడుదల చేశారు. అతి ఆనందంతో మీ అందరితో ఒక గర్వకారణమైన క్షణాన్ని పంచుకోవాలని ఇష్టపడుతున్నాను. అక్టోబరు 31న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకు తాను అందించిన సూచనలు అందించే అవకాశం కలిగింది. ఈ సూచనలకు ఈనెల 16వ తేదీన ప్రధానమంత్రి కార్యాలయం నుండి అధికారికంగా అందింది. గురువారం నా సూచనల గురించి పిఎంవో కార్యాలయం నుండి నాకు కాల్ రావడం గౌరవంగా భావిస్తున్నాను. ఈ క్షణాన్ని మీ అందరితో పంచుకోవడం నాకు చాలా సంతోషంగా, బాధ్యతగా అనిపిస్తోంది" అంటూ ఆడియో రికార్డింగ్‌ను జతచేస్తూ ప్రకటన విడుదల చేశారు.

తెలుగు విశ్వవిద్యాలయ సెల్ఫ్ సపోర్టింగ్ సీట్లకు తక్షణ ప్రవేశం

నాంపల్లి, నవంబరు 21 ప్రభాతవార్త : 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని దిగువ కోర్సులలో సెల్ఫ్ సపోర్టింగ్ సీట్లలో కోర్సుకు 10 సీట్ల చొప్పున ఖాళీలు ఉన్నట్లు విశ్వవిద్యాల సెంట్రల్ అడ్మిషన్ కమిటీ డైరెక్టర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తేది : 22-11-2024 ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి ప్రాంగణంలోని సంబంధిత శాఖల్లో విద్యార్హతలకు సంబంధించి అనిన ఒరిజినల్ సర్టిఫికెట్లు, 3 సెట్ల జీరాక్స్ ప్రతులతో సంప్రదించాలి. ఈ సీట్ల ప్రవేశం పొందిన వారికి హాస్టల్ సౌకర్యం ఉండదని తెలియజేస్తున్నారు. కోర్సులు.... ఫీజుల వివరాలు : 1. ఎంఏ జర్నలిజం అండ్ మాస్‌కమ్యూనికేషన్, సెల్ఫ్ సపోర్టింగ్ ఫీజు రు.22,000లు; 2. ఎంఏ తెలుగు (బాచుపల్లి ప్రాంగణం) సెల్ఫ్ సపోర్టింగ్ ఫీజు రు.15,000లు; 3. ఎంఏ హిస్టరీ కల్చర్ అండ్ టూరిజం సెల్ఫ్ సపోర్టింగ్ ఫీజు రు.22,000లు. గమనిక : ఎంఏ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ కోర్సులో ప్రవేశాలకు వర్కింగ్ జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించబడుతుంది. ఎన్‌సిసి, పిహెచ్‌సి, స్పోర్ట్స్ కోటాల్లో ప్రవేశం పొందడానికి సంబంధిత సర్టిఫికెట్లతో ఆయా శాఖల్లో సంప్రదించాలి.

23న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ

కంటోన్మెంట్, నవంబర్ 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులను పరిశోధించడానికి ఈనెల 23న హైదరాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించనున్న బహిరంగ విచారణల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మారేడ్‌పల్లి మండల తహసీల్దార్ భీమయ్యగౌడ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల పరిస్థితులను తెలుసుకోవడం ద్వారా వారు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకొని వారి ఇబ్బందులను తొలగించవచ్చని కమిషన్ భావిస్తుందని తెలిపారు. అందువల్ల రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజల నుండి బహిరంగ విచారణలను చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శనివారం లక్డీకాపూల్‌లోని హైదరాబాద్ కలెక్టరేట్‌లో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ విచారణకు ప్రజలు హాజరై తమ అభ్యర్థనలను, వినతులను కమిషన్ చైర్మన్‌కు విన్నవించుకోవాలని తహసీల్దార్ భీమయ్యగౌడ్ కోరారు.

తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC

కొటేషన్ ప్రకటన

కొటేషన్ ప్రకటన సం.EE/HYTNR/LBNZ/11/2024-25/204, తేది: 21.11.2024

పేరొందిన సంస్థల నుండి సీల్డ్ కొటేషన్లు క్రింది సంతకందారునికి 25.11.2024న లేదా ముందు తప్పక చేరేటట్లుగా కోరబడుతున్నవి. 25.11.2024న ఉ.11.00 గం. వరకు లేదా ముందు కొటేషన్ స్వీకరించబడతాయి. మరియు అవి ఉ.11.30 గం. వద్ద తెరువబడతాయి. ఇతర వివరాలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి కార్యాలయ పనివేళలలో పొందవచ్చును.

క్ర.సం.	ఐటమ్‌ల వివరణ	పరిమాణం	యూనిట్	సొమ్ము
1.	**అనుకూలీకరించిన ఇలస్ట్రేటర్ మెటామార్ఫోసిస్ ఇలస్ట్రేషన్ ఉపయోగించి సుప్త/అసమాన ప్రాతినిధ్యం**-అందించడం, పోస్ట్-ఇన్‌స్టాల్ చేయబడిన శిల్ప యూనిట్ కోసం నిలువు (MS బ్రేసింగ్)లో కాంపోజిట్ ఫ్యాబ్రికేటింగ్ మెంబర్స్ వివరించడం మరియు ఇది MDCRP (మార్బుల్ ఇన్ కార్బన్డ్ కోసం కార్బన్డ్ రీసెర్చ్) ఉపయోగించి ఇప్పటికే ఉన్న నిర్మాణంతో కొత్త భాగాల అనుసంధానాన్ని కలిగి ఉంటుంది. వాతావరణ ప్రూఫ్ మెటీరియల్ అనుకూలంగా ఉంటుంది కింది స్పెసిఫికేషన్ ప్రకారం అవుట్‌డోర్ ఏరియా డెకరేటివ్ పీస్ అంటే 6 మిమీ-8 మిమీ మందం, రంగు : మెరిసే మెటాలిక్ కలర్‌ఫుల్ బ్లెండింగ్ షేడ్, డిజైన్ రకం: ఇంజనీర్-ఇన్-ఛార్జ్ నిర్దేశించిన విధంగా శిల్పానికి తగినంత ప్రకాశంతో అనుకూలీకరించాలి. వస్తువు యొక్క ధర GSTని మినహాయించి పనిని పూర్తి చేయడానికి శిల్పం యొక్క సరఫరా మరియు స్థిరీకరణను కలిగి ఉంటుంది. (కనీసం 9 అడుగుల ఎత్తు మరియు 3.5 అడుగుల వెడల్పుతో).	1	ఒక్కొక్కటి	
2.	**గరిష్ట పరివర్తన లైవ్ సైజ్ అలంకారమైన సంగీత శిల్పం 6 సంగీతకారుల సమూహం యొక్క సాంప్రదాయ భారతీయ బ్యాండ్** MDCRP (మార్బుల్ డస్ట్ కార్బన్ రీఫోర్స్డ్ ప్లాస్టిక్ **రూపకల్పనను** అందించడం మరియు స్థిరీకరించడం), వాతావరణ ప్రూఫ్ మెటీరియల్ అనుకూలంగా ఉంటుంది. కింది ప్రకారం బహిరంగ ప్రదేశాలు అలంకరణ పీస్ స్పెసిఫికేషన్ అంటే 6mm-8mm మందం, రంగు: షిమ్మరింగ్ మెటాలిక్ కలర్‌ఫుల్ బ్లెండింగ్ షేడ్ డిజైన్ రకం ఉండాలి. శిల్పకళకు తగిన వెలుతురుతో అనుకూలీకరించబడిన ఇంజనీర్ ఇంచార్జి సూచించినట్లుగా వస్తువు యొక్క ధర పూర్తి చేయడానికి శిల్పం యొక్క సరఫరా మరియు స్థిరీకరణను కలిగి ఉంటుంది GST మినహాయింపు పని. (కనీస ఎత్తు 8 అడుగులు మరియు వెడల్పుతో 10 అడుగులు).	1	ఒక్కొక్కటి	
3.	**లైఫ్ సైజ్ అలంకారమైన సంగీత వాయిద్యాల శిల్పం 8 సంగీత వాయిద్యాల యొక్క శాస్త్రీయ భారతీయ సంగీత** (ప్రాతినిధ్యం MDCRP (మార్బుల్ డస్ట్ కార్బన్ రీన్‌ఫోర్స్డ్ ప్లాస్టిక్), వాతావరణ ప్రూఫ్ మెటీరియల్‌ను ఈ క్రింది స్పెసిఫికేషన్ ప్రకారం, అంటే 6mm-8mm మందం, రంగు: మెరిసే మెటాలిక్ కలర్‌ఫుల్ బ్లెండింగ్ షేడ్‌లో డిజైన్ రకం ఉండాలి. ఇంజనీర్-ఇన్-ఛార్జ్ నిర్దేశించిన విధంగా శిల్పానికి తగినంత వెలుతురుతో అనుకూలీకరించబడింది. వస్తువు యొక్క ధర GSTని మినహాయించి పనిని పూర్తి చేయడానికి శిల్పం యొక్క సరఫరా మరియు స్థిరీకరణను కలిగి ఉంటుంది. (చిన్న పరికరం యొక్క కనిష్ట ఎత్తు 18 అంగుళాలు మరియు పొడవైన పరికరం 5 అడుగులు మరియు మొత్తం వెడల్పు 6' ఉండాలి).	1	ఒక్కొక్కటి	
4.	**లైఫ్ సైజ్ అలంకారమైన సంగీత వాయిద్యాల శిల్పం 8 సంగీత వాయిద్యాల యొక్క పాశ్చాత్య సంగీతం (జాజ్ మరియు రాక్) ప్రాతినిధ్యం**-డిజైన్ MDCRP (మార్బుల్ డస్ట్ కార్బన్ రీన్‌ఫోర్స్డ్ ప్లాస్టిక్) అందించడం మరియు ఫిక్సింగ్ చేయడం, కింది స్పెసిఫికేషన్ ప్రకారం బహిరంగ ప్రదేశాల అలంకరణ పీస్‌లకు వాతావరణ ప్రూఫ్ మెటీరియల్ అనువైనది, అనగా 6mm- 8mm మందం, రంగు : మెరిసే మెటాలిక్ కలర్‌ఫుల్ బ్లెండింగ్ షేడ్ డిజైన్ రకం. ఇంజనీర్-ఇన్-ఛార్జ్ నిర్దేశించిన విధంగా శిల్పానికి తగినంత వెలుతురుతో అనుకూలీకరించడానికి. వస్తువు యొక్క ధర GSTని మినహాయించి పనిని పూర్తి చేయడానికి శిల్పం యొక్క సరఫరా మరియు స్థిరీకరణను కలిగి ఉంటుంది. (సైట్/ డిజైన్ స్పెసిఫికేషన్‌ల ప్రకారం ఎత్తు మారుతూ ఉంటుంది 4' - 6.5 అడుగుల ఎత్తు, వెడల్పు 5').	1	ఒక్కొక్కటి	
5.	**ఆకాశ సంబంధిత మ్యూజికల్ మూన్ ఫెయిరీ శిల్పం - డిజైన్ MDCRP** (మార్బుల్ డస్ట్ కార్బన్ రీన్‌ఫోర్స్డ్ ప్లాస్టిక్) ఫిక్సింగ్ ఏర్పాటు చేయడం, ఈ క్రింది స్పెసిఫికేషన్ ప్రకారం అవుట్‌డోర్ ఏరియా డెకరేటివ్ పీస్‌కు అనుకూలమైన వాతావరణ ప్రూఫ్ మెటీరియల్ అంటే 6mm-8mm మందం, రంగు : మెరిసే మెటాలిక్ కలర్‌ఫుల్ బ్లెండింగ్ షేడ్ డిజైన్ రకం: తగినంత ప్రకాశంతో అనుకూలీకరించడానికి ఇంజనీర్-ఇన్-ఛార్జ్ నిర్దేశించిన విధంగా శిల్పం. వస్తువు యొక్క ధర GSTని మినహాయించి పనిని పూర్తి చేయడానికి శిల్పం యొక్క సరఫరా మరియు స్థిరీకరణను కలిగి ఉంటుంది. (కనీసం 9 అడుగుల ఎత్తు మరియు 12 అడుగుల వెడల్పుతో).	1	ఒక్కొక్కటి	
6.	**సమకాలీన పరివర్తన సంగీత వాయిద్యాలు డి-కన్‌స్ట్రక్టివిజం ఆర్ట్ థీమ్ స్కల్ప్చర్ సెట్ - డిజైన్ MDCRP** (మార్బుల్ డస్ట్ కార్బన్ రీన్‌ఫోర్స్డ్ ప్లాస్టిక్), వాతావరణ ప్రూఫ్ మెటీరియల్‌ని అందించడం మరియు ఫిక్సింగ్ చేయడం, ఈ క్రింది స్పెసిఫికేషన్ ప్రకారం డెకరేటివ్ పీస్ అంటే 6mm-8mm మందం, రంగు : మెరిసే లోహం రంగురంగుల బ్లెండింగ్ షేడ్ డిజైన్ రకం: అనుకూలీకరించడానికి, ఇంజనీర్-ఇన్-ఛార్జ్ నిర్దేశించిన విధంగా శిల్పానికి తగినంత వెలుతురుతో. వస్తువు యొక్క ధర GSTని మినహాయించి పనిని పూర్తి చేయడానికి శిల్పం యొక్క సరఫరా మరియు స్థిరీకరణను కలిగి ఉంటుంది. (కనీసం 11 అడుగుల ఎత్తు మరియు 5.5 అడుగుల వెడల్పుతో).	1	ఒక్కొక్కటి	

నిబంధనల షరతులు: 1) కొటేషన్లు 25.11.2024న లేదా ముందు ఉ.11.00 గం.ల వరకు స్వీకరించబడతాయి మరియు అవి GHMC, హయత్‌నగర్, సర్కిల్-3, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యొక్క కార్యాలయంలో ఉ.11.30 గం. వద్ద తెరువబడతాయి. **2)** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ వారు ఎటువంటి కారణం చెప్పనక్కర్లేకుండానే కొటేషన్లు రద్దు చేసే హక్కు రిజర్వ్ అయివున్నది.

సంబంధిత అధికారి చిరునామా: శ్రీమతి డి. ఆశాలత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్-3, GHMC, హైదరాబాద్. **సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్-3, GHMC**

DIPR.No.6900-PP/CL/Advt/1/2024-25, తేది: 21.11.2024

ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో చెత్త తొలగించిన కార్మికులు

స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న దృశ్యం

నార్సింగి, నవంబర్ 21 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో "స్పెషల్ శానిటేషన్ డ్రైవ్" కార్యక్రమాన్ని కమీషనర్ శరత్‌చంద్ర దగ్గరుండి ప్రారంభించారు. కార్పోరేషన్ లోని 8,9,11,15,16.వార్డుల పరిధిల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించారు. చెత్తను ఎత్తివేయించారు. మంచినీటి పైప్‌లైన్‌ల మరమ్మత్తులు, నీటి సరఫరా ఏర్పాట్లు వంటి పారిశుద్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ కార్పోరేషన్ పరిధిలోని ప్రజలంతా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అంటు వ్యాధులకు మూల కారణం మన ఇళ్లల్లో నిలువ ఉండే నీరు, చెత్తలే అని, వీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని సూచించారు. దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. దోమల కాటు వల్లనే విష జ్వరాలు విజృంభిస్తాయని, మనలను అనారో గ్యాలపాలు చేస్తాయని హెచ్చరించారు. పరిశుభ్రతే మనకు శ్రీరామరక్షలా పని చేస్తుందని కమీషనర్ శరత్‌చంద్ర వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకం ప్రభాకర్ రచనలు

రవీంద్రభారతి, నవంబరు 21 ప్రభాతవార్త : ప్రముఖ రచయిత కె.ప్రభాకర్ రచనలన్నీ ఎంతో భావస్ఫూరకంగా పాఠకులను ఎంతగానో ఆకట్టుకొని ఆకర్షిస్తాయని ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత కె.శివారెడ్డి అన్నారు. లావణ్య ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరం గురువారం రాత్రి పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.శివారెడ్డి విశిష్ట అతిథులు డా. ఏనుగు నరసింహారెడ్డి, విజయలక్ష్మి పండిట్, నాళేశ్వరం శంకరం, పగడాల చంద్రశేఖర్, చీకోలు సుందరయ్య, రఘుశ్రీ తదితరులతో కలిసి కె.ప్రభాకర్ రచించిన ప్రేరణ కావ్యాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కె.ప్రభాకర్ మంచి కవి అని, ఎన్నో ఏళ్లనుండి కవిత్వం వ్రాస్తున్నారని, తొలినాళ్లలో ఆయన రాసిన గజల్లు ఎంతో ఆదరణ పొందాయని గుర్తుచేశారు. అనంతరం కె.ప్రభాకర్‌ను ఘనంగా సత్కరించారు.

PUBLIC NOTICE

General public is hereby informed that **D.Vijaya Lakshmi, W/o. Dharanidhar, R/o. Hyderabad,** owner and possessor has agreed to sell his **Open Plot No's 11, & 11 A, land in Sy.Nos.748 & 749 total admeasuring 640 Square Yards or 535.56 Square Mtrs., situated at RANGA REDDY NAGAR,** Adjacent to Mission Compound, **SHAMSHABAD MUNICIPALITY, Ranga Reddy District, T.S.,** Covered by Ward & Block No.21 and bounded on **North:33-0 FT WIDE ROAD; on South: PARK; on East: PLOT NOS.12 & 13 and on West: 40-0-FT WIDE ROAD** to my clients free from all sorts of encumbrances and charges. Any person (s) having any right, title and interest over the said property shall contact the undersigned with all the document in support of his/her/their claim **within Seven days** from the date of Publication of this notice failing which my client will proceed further for complete the remaining sale formalities and the objection received thereafter shall be deemed to have been waived to an intents and purposes.

SURESH UPADHYAY B.Com., LL.B.
ADVOCATE
1-1-651/8-12, 2nd Flr., Gandhinagar, Hyd-80.
M: 6304732833, 9494408460

PUBLIC NOTICE

Under the instruction of my client M/s. Theme Ambience Constructions Pvt. Ltd. Having its registered office at 8-2-293/8/2/L/1-B, Plot No.12, MLA Colony, Banjar Hills, Hyderabad rep. by its Director Mr. Bimal Kedia, who has instructed me to issue the public notice:

This is to inform the General Public at large that my client had filed **SLP. (Civil) NO. 25280/2024,** On the file of the Hon'ble Supreme Court of India against Mr. Sajjan Raj Jain and others, aggrieved by the orders passed by High Court for the State of Telangana at Hyderabad in **CMA No.462 of 2024 orders dated 13-09-2024,** confirming the orders passed in Arb Op No.82 of 2022 on file of the X Additional chief Judge, City Civil Court at Hyderabad. That the Hon'ble Supreme Court of India had by order dated 5.11.2024 passed in **SLP (Civil) No.258280/2024,** was pleased to direct the parties to maintain **'Status quo'** in respect of the property i.e. Land admeasuring Acres 6-00 Guntas in part of survey No.102/4/2 of Hakimpet Village corresponding to T.S. No. 1, part 3, Block J, Ward 12 and 29 Part , Ward 9 Block J, situated at Road No 12, Banjara Hills, Shaikpet Mandal, Hyderabad.

That it has come to the notice of my client that Mr. Sajjan Raj Jain and others, are trying to deal with the above-mentioned property, which is subject matter of **SLP. (Civil) No.25280/2024,** and the same is pending on the file of Hon'ble Supreme Court of India.

That the members of the general public are hereby cautioned not to deal with Mr. Sajjan Raj Jain and others in respect of above-mentioned properties. That in spite of this public notice any person enter into any agreement in respect of the above mentioned property the same shall be at their sole risk and consequences and the same shall not be binding on my client.

DIVYA RAI, Advocate
#302,3rd Floor, Thirath Towers, Road No.7, Banjara Hills, Hyd-034, Tel-9110314175

VAARTHA CLASSIFIEDS

LOSS OF PASSPORTS

★ **We, V.Brahmeswara Rao and V.Padma** R/o. H.No.6-1-149/6/D1, Padmarao Nagar, Sec-Bad. We Travelling from Sec-bad to Padmarao Nagar Have Lost Our Passports Bearing Nos. V8189487 & V8188142. If Anyone Found Plz **Cont: 7981301025.**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT AT LB.NAGAR
O.S.No. 637 of 2024

Between:-
1) Smt.Leburi Damayanthi. W/o. Late. Leburi Venkateshwar Rao, Aged. 78 Years. Occ. Household.
R/o. H.No. 2-4-515. Plot No. 164, New Nagole Colony. Road No.4, L.B.Nagar. R.R.District. T.S - 500 035.
2) Sri.Leburi Ramesh, S/o. Late.Leburi Venkateshwar Rao, Aged. 64 Years. Occ. Retd. Bank Manager,
R/o. H.No. 2-4-515, Plot No. 164. New Nagole Colony, Road No.4. L.B.Nagar. R.R.District. T.S - 500 035.
3) Sri.Leburi Suresh. S/o. Late.Leburi Venkateshwar Rao. Aged. 60 Years, Occ. Business,
R/o. H.No. 2-4-515. Plot No. 164. New Nagole Colony. Road No.4. L.B.Nagar, R.R.District, T.S - 500 035.
...Plaintiffs
And
1) The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy District.
2) All Concerned.
...Defendants

To
D-2 ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above suit for Declaration declaring the Plaintiffs are the legal heirs of Late Leburi Venkateshawar Rao, who died on 10-11-2016 and the suit is stands posted to 24-12-2024. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 24-12-2024 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF COURT)
Sd/- (Gummalla Bhasker Reddy)
Advocates
Counsel for the Plaintiffs

PUBLIC NOTICE

The General Public are here by informed that my client Chemcharam Laxmi, W/o. Chemcharam Srinivas Reddy Late., R/o. H.No. 4-1-84/1, Bhavani Nagar, Opp: NTR Studio, Nacharam, Uppal, Medchal-Malkajgiri District and she acquired the property Plot No.3 admeasuring 300 Sq. yards and Plot No.4 Part, admeasuring 66.67 Sq. yards total admeasuring 366.67 Sq. yards, in Sy. No. 240, situated at Nacharam village from her husband namely C.Srinivas Reddy after his demise. That on 25-01-2023, she noticed that the original document No. 6609/1979 of SRO Hyderabad East pertaining to the above said plots was lost from her custody at Xerox shop Nacharam, as such my client hereby request the public that if any- one found kindly return the same to me or to my client. If any person having any objections may notify the same to me or to my above said client within (7) days of publication of this notice. If anyone misuses the said document my client will not be responsible.

Sd/- **V.LINGASWAMY,** M.B.A. LL.B
Advocate
Plot No.37, Maitripuram Colony, Karmanghat, Saroornagar, R.R.Dist-500 079. Cell: 9848389497

IN THE COURT OF II JUNIOR CIVIL JUDGE CUM II ADDL METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI : AT MALKAJGIRI
O.S.No.956 of 2022

Between:
IDBI Bank Ltd
A.S.RAO Nagar Branch,
Hyderabad. Rep. by its Asst General Manager ... Plaintiff
and
Mr.Kasagoni Ravi ...Defendants
D1. Mr.Kasagoni Ravi
s/o. Sri.Kasagoni Mallaiah,
aged 49 yrs, R/o.H.No.14-185,
Santosh Reddy Nagar Colony,
New Mirjalguda, Malkajgiri,
Hyderabad 500 047

Please take notice that the above O.S. is filed against you for recovery of money **Rs.8,62,089.33 Ps.** and the same is posted to 28.11.2024 for your appearance. You may appear either in person or through an advocate before the said court on the said date at 10.30 A.M, failing which, the matter will be decided ex-parte.

(By Court Order)
(SRINIVAS CHITTURU)
ADVOCATE.
3-4-533, BARKATPURA
HYDERABAD-500 027
COUNSEL FOR PLAINTIFF
Date: 20.11.2024

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICTREGISTRAR OF CHITS) RED HILLS, AT HYDERABAD DISTRICT.
A.B.R./ C.F No: 181 OF 2024.

BETWEEN:
M/s. Shriram Chits India Pvt Ltd., (Formerly Shriram Chits Pvt Ltd) Secunderabad Branch, Rep by it's G P A Holder Cum SENIOR MANAGER, Mr.Asgar Abbas, S/o,Md.Mazhar Hussain, aged about.40 years,
...DISPUTANT.
VERSUS
1. Mr.K.Santhosh Kumar Reddy, S/o, K.Damodar Reddy, aged about 39 years, Occ: Liaisoning Manager, O/s, Kapil Precast and Infra Pvt Ltd. # Plot No.25 & 28, 2nd Floor, kapil House, Old Alwal, Secunderabad-500010. Emp Id.FK5. R/,H.No.15-15, Prerana Towers, Flot No.301, 3rd Floor, Old Mirjalguda, Malkajgiri, Madchal-Malkajgiri-500047.
2. Mr.V.Naveen Reddy, S/o,V.Pratap Reddy(Late), aged about 37 years, Occ: Tech-I, O/o, South Central Railway, Lalaguda Workshop, Secunderabad. Emp Code.24890160496. R/,H.No.16-162, Old Mirjalguda, Near hanuman Temple, Malkajgiri, Hyderabad-500047.
3. Mr.B.Vijender Reddy, S/o, B.Ramachandra Reddy, aged about 54 years, Occ: Business, M/s, Devi Constructions, KachavaniSingaram, Near R K Function Hall, Ghatkesar, Medchal-Malkajgiri-500088. R/,H.No.9-87, Prashanth Nagar, Ghatkesar, Boduppal, Medchal-Malkajgiri-500092.# Plot No.196, Sai AnjanaAppartments, P & T Colony, Medipally, Medchal-Malkajgiri-500092.
4. Mr.M.SaiRam, S/o,M.Nageshwar Rao, aged about 43 years, Occ: Tech-I, O/o, South Central Railway, Lalaguda Workshop, Secunderabad. Emp Code.248IO130001. R/,H.No.27-16/30/2, Balram Nagar, Beside Vani Nikethan High School, Krupa Complex, Safilguda, Malkajgiri, Medchal-Malkajgiri-500047.
...Opponents

Please take notice that the above dispute is filed against you for recovery ofRs.1,77,350-00(One Lakh Seventy Seven Thousand Three Hundred And Fifty Only).and the same is posted to Date: 10-12-2024.for your appearance before the office of The Deputy Registrar of Chits/Arbitrator,/Dist Registrar Office,D.No.11-5-338, Near Niloufer Hospital, RED HILLS, HYDERABAD-500004, at 12.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATRAR on that day the will be heard and decided exparte.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
SANJAY CHILAKAMARRI.
ADVOCATE, (AP/292/1991)
Room.No.15,2nd Floor
Srinath Commercial Complex
S.D.ROAD,SECUNDERABAD-03.
Mobile.No.9848012870
sanadv@hotmail.com.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICTREGISTRAR OF CHITS) RED HILLS, AT HYDERABAD DISTRICT.
A.B.R./ C.F No: 472 OF 2024.

BETWEEN:
M/s. Shriram Chits India Pvt Ltd., (Formerly Shriram Chits Pvt Ltd) Secunderabad Branch, Rep by it's G P A Holder Cum SENIOR MANAGER, Mr.Asgar Abbas, S/o,Md.Mazhar Hussain, aged about.40 years,
...DISPUTANT.
VERSUS
1. Mr.S.Vijay Kumar, S/o,S.Israil, aged about.45 years, Occ: Major (Mess Member), O/o,Indian Army, Secunderabad Club, Picket, Secunderabad-500026. Emp.Code.MM2054. R/o,H.No.5-9-53/4, Yapral, Jawaharnagar, J.J.Nagar Colony, Medchal-Malkajgiri-Dist-500087.
2. Mr.E.Vineesh Kumar, S/o,Rama Krishna, aged about.45 years, Occ: Sepoy, O/o,Indian Army, Secunderabad Club, Picket, Secunderabad-500026. Emp.Code.3996759F. R/o,H.No.B-34/4, 1st Floor, DRDO Township, Kanchanabagh, Hyderabad-500009.
3. Mr.MylabathulaJohni, S/o,M.Ananda Rao (Late), aged about.42 years, Occ: Manager Operations, O/o,MAxivision Eye Super Speciality Hospitals, Emp.ID.1137 # 1-11-252/1A-1D, S-18, B-Block, Alladin Mansion, Near Shoppers Stop, Begumpet, Hyderabad-500016. R/o,H.No. Plot.No.208, 6-3-1142, Nitya Sai Appts, BS Maktha, Subani Masjid Lane, Somajiguda, Hyderabad-500016.
4. Mr.B.Shrihari, S/o,B.Venkatesh, aged about.46 years, Occ: Asst Branch Manager, O/o, Reliance Nippon Life Insurance, # 11-13-1099/3, Plot.No.22/5, Sy.No.7, Ground Floor, Dwarakapuram, Kothapet, Hyderabad-500035. Emp.Code.70637241, R/o,H.No.Plot.No. 80/A/15, 8-191/1, Gowtham Nagar, New Bowenpally, Tirumalgiri, Secunderabad-500011.
5. Mr.B.Shyamlal, S/o,B.HajyaNayak, aged about.38 years, Occ: MSCC, O/o,Society For Elimination of Rural Poverty, Human Resource Management System. Dept Of Rural Development Govt Of Telangana, Hyderabad. Emp.Code.00887. R/o,H.No.6-21, Yerragunta, Dasturabad, Adilabad-Dist-504202.
.....Opponents

Please take notice that the above dispute is filed against you for recovery ofRs.9,06,598-00(Nine Lakhs Six Thousand Five Hundred And Ninety Eight Only).and the same is posted to Date: 10-12-2024.for your appearance before the office of The Deputy Registrar of Chits/Arbitrator,/Dist Registrar Office,D.No.11-5-338, Near Niloufer Hospital, RED HILLS, HYDERABAD-500004, at 12.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATRAR on that day the will be heard and decided exparte.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
SANJAY CHILAKAMARRI.
ADVOCATE, (AP/292/1991)
Room.No.15,2nd Floor
Srinath Commercial Complex
S.D.ROAD,SECUNDERABAD-03.
Mobile.No.9848012870
sanadv@hotmail.com.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICTREGISTRAR OF CHITS) RED HILLS, AT HYDERABAD DISTRICT.
A.B.R./ C.F No: 263 OF 2023.

BETWEEN:
M/s. Shriram Chits India Pvt Ltd., (Formerly Shriram Chits Pvt Ltd) Karkhana Branch, Rep by it's G P A Holder Cum SENIOR MANAGER, Mr.Asgar Abbas, S/o,Md.Mazhar Hussain, aged about.40 years, **.....DISPUTANT.**
VERSUS
1. Mrs.G.Anusha, S/o,G.Jagadish, aged about.31 years, Occ: Business (Adarsh Tent House, Secunderabad). R/o,H.No.11-2-426/17/B, Annanagar Street, Namalagundu, Chilkalguda, Secunderabad-500061.
2. Mr.G.Ravi Kumar, S/o,G.Lingaiah, aged about.48 years, Occ: Ward Boy, O/o, Singareni Collieries Company Ltd, Area Hospital Bhoopalpalli, Jayashankar-Bhoopalpally-Dist. Emp.No.02110322. R/o,H.No.2-55, Lakshminagar, Bhoopalpalli, Jayashankar-Bhoopalpally-Dist 506169.
3. Mr.N.Ramesh, S/o,N.Nagaiah, aged about.43 years, Occ: Sr.WardAsst, O/o, Singareni Collieries Company Ltd, Ramagundem Division, Area Hospital Bhoopalpalli, Jayashankar-Bhoopalpally-Dist Emp.No. 01236646. R/o, H.No.2-100, Shanthi Nagar, Bhoopalpalli, Jayashankar-Bhoopalpally-Dist-506169.
4. Mr.M.Rajanarsu, S/o,M.Rajamallu, aged about.51 years, Occ: Sr.WardAsst, O/o, Singareni Collieries Company Ltd, Area Hospital Bhoopalpalli, Jayashankar-Bhoopalpally-Dist. Emp. No. 02073782.R/o,H.No.3-118/1,Veldi (Villege), Manakondur (M), Karimnaga-Dist-505469.
5. Mr.G.Jagadesh, S/o,G.Lingaiah, aged about.42 years, Occ: Proprietor, M/s, SS Enterprises # 1-9-692/1, Vidya Nagar, Circle.No.18, Hyderabad. R/o,H.No.12-1-458, Lalapet, Govt High School, Secunderabad-500017.
.....Opponents

Please take notice that the above dispute is filed against you for recovery ofRs.5,30,680-00(Five Lakhs Thirty Thousand Six Hundred And Eighty Only).and the same is posted to Date: 10-12-2024.for your appearance before the office of The Deputy Registrar of Chits/Arbitrator,/Dist Registrar Office,D.No.11-5-338, Near Niloufer Hospital, RED HILLS, HYDERABAD-500004, at 11.00 A.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATRAR on that day the will be heard and decided exparte.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
SANJAY CHILAKAMARRI.
ADVOCATE, (AP/292/1991)
Room.No.15,2nd Floor
Srinath Commercial Complex
S.D.ROAD,SECUNDERABAD-03.
Mobile.No.9848012870
sanadv@hotmail.com.

హమాలీల సంక్షేమానికి కృషి : డైరెక్టర్ మాదారం కృష్ణ

డైరెక్టర్ మాదారం కృష్ణను సన్మానిస్తున్న హమాలీ సంఘం అధ్యక్షులు కుమార్ సురేష్, దానం శేఖర్ తదితరులు

మలక్ పేట్ ,నవంబర్ 21, ప్రభాతవార్త: హమాలీలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదారం కృష్ణ పేర్కొన్నారు. అఖిల హైదరాబాద్ హమాలీ సంఘం అధ్యక్షుడు కుమార్ సురేష్, ప్రధాన కార్యదర్శి దానం శేఖర్ ల ఆధ్వర్యంలో మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ లో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా నియమితులైన మాదారం కృష్ణకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీల అభివృద్ధి కోసం పాటుపడతామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం ఉపాధ్యక్షులు పి. కతలయ్య, డి. రాజు, లక్ష్మణ్ ,ఎం. కుమార్, నర్సింగ్ రావు ,మురళి, శంకరయ్య, కుమార్, వెంకటేష్, శంకర్, రమేష్, రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి : కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

కాలనీవాసులతో కలిసి కమిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు

మలక్ పేట ,నవంబర్ 21, ప్రభాతవార్త: మూసారాంబాగ్ డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మూసారాంబాగ్ కృష్ణ నగర్ మిత్ర పార్క్ లో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి రూ .18 లక్షల వ్యయం తో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ , బోర్ వెల్ తదితర సివిల్ వర్క్స్ ను కృష్ణ నగర్ కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. డివిజన్ లోని పలు ప్రాంతాలలో ప్రతి నిత్యం వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. డివిజన్లో త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ యాదవ్, కాలనీ అధ్యక్షుడు అశోక్, నర్సింగ్, సాయి రామ్, సందీప్, జగన్నాథ్, సూపర్వైజర్ పాల్గొన్నారు.

తుర్కయంజాల్ మున్సిపాలిటీ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులుగా రమేష్ కురుమ

తుర్కయంజాల్ నవంబర్ 21,ప్రభాతవార్త : తుర్క యాంజల్ మున్సిపాలిటీ బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో బహుజన సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులుగా పట్నం రమేష్ కురుమ గారిని మరియు ఉపాధ్యక్షులుగా లవంగి రాజు ను, వారిని ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కమిటీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ నియమించడం జరిగింది, బీఎస్పీ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి తమ సాయశక్తులు కృషి చేస్తామని నాయకులు కార్యకర్తలు ఎలాంటి సమస్యలు ఉన్నా వెళ్ళ వెంట ఉండి పని చేస్తానని నాకు సహకరించిన నాయకులందరికీ ధన్యవాదాలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు గుండె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మచ్చ మహేందర్, కోశాధికారి బంగారిగల్ల మహేందర్, తుర్కయాంజల్ మున్సిపాలిటీ నాయకులు యడపల్లి శ్యామ్ ,భూతం రమణ ,చెక్క రంజిత్ కుమార్ నెమలి సత్యనారాయణ, అమరవ రావు రవి కుమార్ వాసుదేవ్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పూజలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్ నవంబర్ 21,ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి విగ్రహం,ధ్వజస్తంభం ప్రతిష్ఠా మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కొత్త కుర్మ సత్తయ్య, భక్తులు, కౌన్సిలర్లు నాయకులు కలిసి పూజల్లో ఘనంగా పాల్గొన్నారు.

సిపిఐ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి

కరపత్రాన్ని విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

హయత్‌నగర్, నవంబరు 21 ప్రభాతవార్త: అధికారం, పదవులు లేకున్నా సీపీఐ దశాబ్ద కాలంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని పక్షాన పోరాడుతోందని పార్టీ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రాచారి అన్నారు. పార్టీ శతవసంత ఉత్సవాల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26న కొత్తపేటలోని బాబు జగ్జీవన్‌రామ్ హాల్లో నిర్వహించనున్న పార్టీ నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ హయత్‌నగర్‌లో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ ఏర్పడిన ది మొదలుకుని 100 సంవత్సరాలుగా రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలపై అధికారంలోని ప్రభుత్వాలతో పోరాటం కొనసాగిస్తూనే ఉన్నామన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా శ్రేణులను నుంచి పార్టీని అభివృద్ధి పరిచి ఎర్రజెండాను ఎగురవేసే దిశగా కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు.కార్యక్రమంలో పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కన్వీనర్ సామిడి శేఖర్‌రెడ్డి, నాయకులు బలరాజు, నరసింహ, శేఖరాజు,పల్లిరెడ్డి,శోభన్,రాములు గౌడ్,కందుల సుధాకర్ పాల్గొన్నారు.

విద్య ద్వారా మాత్రమే బహుజన జాతులు అభివృద్ధి చెందుతాయి

- ఎమ్మెల్యే వేముల వీరేశం ..

గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రంలో నక్క వెంకటేష్ తదితరులు

మలక్ పేట ,నవంబర్ 21, ప్రభాతవార్త: విద్య ద్వారా మాత్రమే బహుజన జాతులు అభివృద్ధి చెందుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోషలిస్టు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చాదర్ ఘాట్ నింబోలిఅడ్డ ఎస్సీ సంక్షేమ బాలికల కళాశాల హాస్టల్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేముల వీరేశం, విశిష్ట అతిథిగా కల్లేపల్లి సుందరయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగు జాడలలో విద్యార్థులు నడుస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయలను సద్వినియోగం చేసుకుని ఎదగాలని ఆకాంక్షించారు. గ్రంథాలయం ఏర్పాటు చేసిన సోషలిస్టు విద్యార్థి సంఘం అధ్యక్షులు నక్క వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఏర్పుల శివలింగాలను ఆయన అభినందించారు. ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ మంచి నాయకులుగా ఎదగాలని కోరారు. నక్క వెంకటేష్ ,ఏర్పుల శివలింగం లు మాట్లాడుతూ గ్రంథాలయల ఏర్పాటు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఒక ఉద్యమంగా చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భూపాల్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ ,వలిగొండ నరసింహ, జంతుక శంకర్, ఎల్. రవి, మంద విజయ్, కొమ్ము వివేక్, ఒగ్గ వినయ్ ,విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడానికి కృషి : చైర్మన్ చెకోలేకార్ లక్ష్మీ

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు పుష్పగుచ్ఛలను అందజేసి సన్మానిస్తున్న చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్, డైరెక్టర్ మహమ్మద్ షకీల్ తదితరులు ..

మలక్ పేట ,నవంబర్ 21, ప్రభాతవార్త: రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడానికి కృషి చేస్తామని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ పేర్కొన్నారు. హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన చేకోలేకర్ లక్ష్మీ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, పలువురు డైరెక్టర్లతో కలిసి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తనపై విశ్వాసంతో అప్పగించే బాధ్యతలను సమర్ధవంతంగా నెరవేరుస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆధునికరిస్తామని తెలిపారు. రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉండి వారి సంక్షేమాన్ని కృషి చేస్తామన్నారు. తనను చైర్మన్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి పార్టీలో ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మహమ్మద్ షకిల్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేరాలను అరికట్టడంలో సిసి కెమెరాల పాత్ర కీలకం

-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి..

తుర్కయంజాల్ నవంబర్ 21 ప్రభాతవార్త : నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ శ్రీ గణేష్ శ్రీనివాస రంగాపురం కాలనీలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రామ్ రెడ్డిలు సిసి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీనివాస రంగాపురం కాలనీవాసులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. తుర్కయాంజల్ మున్సిపల్ పరిధిలో అన్ని కాలనీల ప్రతినిధులు వారి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శం కావాలన్నారు. మహిళలు, ప్రజల రక్షణ, దొంగతనాలు అరికట్టడానికి సీసీ కెమెరాల పాత్ర కీలకమని తెలిపారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలతో పాటు నేరాలు జరగకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కౌన్సిలర్లు రొక్కం అనిత చంద్రశేఖర్ రెడ్డి, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి, ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి, మల్ రెడ్డి యాది రెడ్డి, సామ భీంరెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ నల్ల పోచమ్మ విగ్రహా ప్రతిష్టాపన వేడుకలు



శ్రీ నల్ల పోచమ్మ విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ, ఎంపి ఈటల రాజేందర్ తదితరులు

రామంతాపూర్, నవంబరు 21 ప్రభాతవార్త : రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లోని శ్రీ త్రిశక్తి నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహా, శిఖర, కలశ, ధ్వజ ప్రతిష్టా మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటి చైర్మన్ గడ్డం సాయికిరణ్, అధ్యక్షుడు ఆవుల సుధాకర్, వర్కింగ్ ప్రసిడెంట్ యండపల్లి సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల అనిల్‌గౌడ్, కోశాధికారి ఎడమ నవీన్‌రెడ్డి, రాగి వెంకట్‌రెడ్డి, పారుపల్లి హనుమంత రావు, పిసరి శంకర్, వెంకట్‌గుప్త, మల్లేష్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, తోట శ్రీనివాస్, చెల్లోజు ఎల్లాచారి, వేద పండితులు, దేవాలయ ముఖ్య సలహాదారులు మహదేవభట్ల లక్ష్మణ ప్రసాద శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ చే ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉపదేశం చేశారు. శుక్రవారం అమ్మవారికి బోనాల ఉత్సవాలు, 23న ఫలహార బండి ఊరేగింపు ఉంటాయని వారు తెలిపారు.

ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం ఖాయం : అశోక్‌గౌడ్

సమావేశంలో ప్రసంగిస్తున్న టిటిడి బోర్డు మెంబర్ ఎన్.నర్సిరెడ్డి, అశోకకుమార్‌గౌడ్ తదితరులు

ఉప్పల్, నవంబరు 21 ప్రభాతవార్త : తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం ఖాయమని టిటిడిపి సమన్వయకర్త,మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు, పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కిని నరసింహులు, టిడిపి బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ లోని రామస్వామి పంక్షన్ హాల్‌లో టిడిపి మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్ర మం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో టిడిపి మరింత బలోపేతం అవుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని టిడిపి సభ్యత్వ నమోదు కీలక భూమిక పోషించడం జరుగుతుందన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని టిడిపి పార్టీ నేతలు, కార్యకర్తలు విధిగా సభ్యత్వం చేయించుకోవాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగు చేయూత అందిస్తామన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తగు చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, మాజీ ఉపాధ్యక్షులు సామ భూపాల్‌రెడ్డి, రాష్ట్ర అధికా ర ప్రతినిధి దుర్గా ప్రసాద్, ఐటిడిపి కన్వీనర్ హరికృష్ణ, పలు వురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, నవంబరు 21 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపవేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఎఇ కిరణ కుమార్‌రెడ్డి తెలిపారు. ఉప్పల్ ఆర్‌టిపి పీడర్ పరిధిలోని ఉప్పల్ మాస్టర్ చెఫ్, సర్వే ఆఫ్ ఇండియా, కెవి స్కూల్, వెంకటేశ్వరకాలనీ, సూర్యనగర్ కాలనీ, రాజ్‌నగర్ కాలనీ, రాజ్యలక్ష్మి దియేటర్,సుమిత్ర ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపవేస్తున్నామని తెలిపారు.

హబ్సిగూడలో.. హబ్సిగూడ పరిధిలోని ఐఎస్ఐ పీడర్ పరిధిలోని జెఎస్ఎన్ కాలనీ, జిజికాలనీ, వివి నగర్,విజ్ఞానపురి, శోభననగర్ కాలనీలో ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ వి.గణేష్ తెలిపారు.

రామంతాపూర్‌లో..

రామంతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గోఖలేనగర్ పీడర్ పరిధిలోని ప్రగతినగర్, చర్చి కంపౌడ్, ఇందిరానగర్, నెహ్రూనగర్, గోఖలేనగర్, కెన్యా గ్రౌండ్, ఆర్‌టిసి కాలనీ పరిధిలో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ కె.లావణ్య తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.

సమస్యలు లేకుండా చూస్తాం: ఛైర్‌పర్సన్

డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఛైర్‌పర్సన్, కౌన్సిలర్

హయత్‌నగర్, నవంబరు 21 ప్రభాతవార్త: అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ పండుగుల జయశ్రీరాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధి 4వ వార్డు సాయినగర్ కాలనీ ఫేజ్-2, బ్యాంకుకాలనీలో 28.5 లక్షల రూపాయలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులు, విఘ్నేశ్వర, వీపీఆర్ నగర్ కాలనీలో 5 లక్షల రూపాయలతో ఏర్పాటుచేయనున్న ముఖద్వార నిర్మాణ పనులకు ఆమె స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతివిజేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఛైర్‌నర్సన్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీల్లో సమస్యలను గుర్తించి అసరమైన మేర నిధులను కేటాయిస్తూ అభివృద్ధి పనులను పూర్తిచేస్తున్నామని వివరించారు. కౌన్సిలర్ విద్యావతివిజేందర్‌రెడ్డి మాట్లాడుతూ... వార్డు పరిధిలో తాగునీరు, డ్రైనేజీ పనులను పూర్తిచేసిన తరువాత రోడ్లు, వీధిదీపాల వంటి అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ రవీందర్‌రెడ్డి, అధికారులు సుమంత్, శివానంద్ నాయకులు పడమటి సుధాకర్‌రెడ్డి, పోరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, చందులాల్ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం..

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను లబ్దిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరెడ్‌మెట్,నవంబర్21,ప్రభాతవార్త: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లాంటిదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వినాయక్‌నగర్ డివిజన్‌కు చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న రమణయ్యకు రూ. 32,000లు, యాదమ్మ కు రూ. 24వేలు, వసంత లక్ష్మి రూ. 17వేల 500ల చెక్కులను ఆయన అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు అర్హులైన వారి కోసం తమ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కౌంటర్‌ను ఏర్పాటు చేసి ఇద్దరు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బద్దం పరుశరామ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు తులసి సురేష్, కార్యదర్శి బాలక్రిష్ణ గుప్తా, ఫరీద్, కరీం, శ్రీనివాస్, గుత్తి రామ్‌చం దర్, సాయి ముదిరాజ్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర కో కన్వీనర్ సత్యనారాయణ

సైదాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త: మాలల సింహ గర్జన సభను మాలలందరు కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ సత్యనారాయణ, యాక్షన్ కమిటీ చైర్మన్ మన్నె శ్రీధర్‌రావు, కన్వీనర్ బల్వంత్ రావు, విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు జీవన్, శంకర్‌బాబులు పిలుపునిచ్చారు. డిసెంబరు ఒకటో తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని కోరుతూ ఎల్‌బినగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్‌లో మాలల సొసైటీ అధికార ప్రతినిధి పార్శపు శ్రీధర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. అంతకు ముందు స్థానికంగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంట నగరాలను దిగ్బంధం చేసే విధంగా మాలలందరు సింహ గర్జన సభకు తరలిరావాలన్నారు. ఇది మాలల ఆత్మగౌరవ సభ అని, దీనిని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకుని ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్శపు మధు, రాంబాబు, రాములు, జీవన్, కట్ట వెంకటేష్, నరసింహ, యశ్వంత్, ఆనంద్ రాజ్, రెడ్డి మాల కృష్ణ, నరేష్, ఆనంద్‌బాబు, చింతల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం ..సిఎం రిలీఫ్ ఫండ్

- కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిటవరమని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్‌కు చెందిన జావిడి మదన్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకున్నాడు. అనంతరం కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డిని కలిసి సిఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించాల్సిందిగా కోరడంతో మదన్ చేత దరఖాస్తు చేయించారు. ఈ నేపథ్యంలో సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును గురువారం మదన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్‌బినగర్ నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కందికంటి శ్రీధర్‌గౌడ్, పల్సం శ్రీధర్‌గౌడ్, యశ్వంత్ కుమార్, కరణ్ కుమార్, శ్రీకాంత్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌరవ డాక్టరేట్ బిరుదు అందుకున్న ప్రకాష్ రావు

గౌరవ డాక్టరేట్ బిరుదు అందుకుంటున్న ప్రకాష్‌రావు

సైదాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త: సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందించిన వైదేహి సేవా సమితి కార్యదర్శి పొనుగోటి ప్రకాష్‌రావు గౌరవ డాక్టరేట్ బిరుదు అందుకున్నారు. యు.ఎన్.ఓకు చెందిన వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రకాష్‌రావును గౌరవ డాక్టరేట్ బిరుదుతో సత్కరించారు. వైదేహి సేవా సమితి ఆధ్వర్యంలో సరస్వతినగర్‌లో అనాశ్రిత బాలికల ఆశ్రమం, ఉచిత శిక్షణా కేంద్రం నిర్వహిస్తున్నారు. గౌరవ డాక్టరేట్ బిరుదు అందుకున్న ప్రకాష్‌రావుకు పలువురు అభినందనలు తెలిపారు.

పెద్ద చెరువులో గుర్రపు డెక్క తొలగింపు

చెరువులో గుర్రపు డెక్కను తొలగింపజేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిన్ శేఖర్

తార్నాక, నవంబర్ 21 ప్రభాతవార్త: డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ చొరవతో నాచారం హెచ్‌ఎంటీనగర్ పెద్ద చెరువు గొర్రపు డెక్క తొలగింపు పనులను గురువారం ప్రారంభమయ్యాయి. ఇటీవల చెరులో నుంచి తీయించిన గుర్రెపు డెక్కలను చెరువు కట్టపై వేశారు. దీంతో దోమలు యదావిధిగా వస్తున్నాయి.దీంతో మరో సారి జోనల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేయడంతో వారు స్పందించారు. రామ్‌కీ సహకారంతో గుర్రపు డెక్కలను తొలగింపజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీందో దోమల సమస్య ఉండదని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్‌కు వారు కృతజ్ఞతలు చెప్పారు.

ఎసిపి జైపాల్‌రెడ్డిని సన్మానించిన శారధ మల్లేష్

చిలుకల గూడ ఎసిపిని జైపాల్ రెడ్డిని కలిసిన దిశా కమిటీ సభ్యురాలు శారద మల్లేష్ ఇతర బిజేపీ శ్రేణులు

తార్నాక, నవంబర్ 21 ప్రభాతవార్త: చిలుకలగూడ ఏసీపి వి.జైపాల్‌రెడ్డిని బిజేపీ, సీనియర్ నాయకురాలు దిశా కమిటీ సభ్యురాలు (జిల్లా డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ అండ్ మానిటరింగ్ కమీటి) శారధ మల్లేష్ గురువారం చిలుకలగూడలోని ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుగుప్తా, వీరన్న, శ్యాంసుందర్, మహేష్, గంగాధర్ యాదవ్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, గండి కోట నరసింహ్మా,హనుమంతు ముదిరాజ్,బిక్షపతి,రవీందర్ శ్రీనివాస్‌చారి, ఆదర్శ, జమ్మికుంట వేణు,సత్యనారాయణ,రామకృష్ణ, శ్యామ్ రావు, ఒములు, కె. మల్లేష్ తదితరులు ఏసీపిని కలిసిన వారిలో ఉన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, నవంబరు 21 ప్రభాతవార్త : సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మల్లాపూర్ సూర్యనగర్‌కు చెందిన వి.లీలావతికి రూ.36వేల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన పేదలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు చేయూత : రజితరెడ్డి

లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్‌లు అందజేస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, నవంబరు 21 ప్రభాతవార్త : పేద, మధ్య తరగతి ప్రజలకు సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ సర్కిల్‌కు చెందిన చలపతిరావుకు రూ.60వేలు, రాంచందర్‌కు రూ.32వేలు, అమృతకు రూ.60వేలు, భాగ్యలక్ష్మికి రూ.60వేలు, హుస్సేన్‌కు రూ.60వేలు, మీరాదేవికి రూ.31వేలు చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సిఎం రేవంత్‌రెడ్డి అర్హులైన వారికి సిఎం సహాయ నిధి కింద చేయూత అందిస్తున్నారని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, ఆగంరెడ్డి,మంచాల రఘు, సలాం, రాఘవేందర్,పూజారి హనుమంతు, ఆనంద్, ప్రభు, మంద సుమన్‌రెడ్డి, బజారు నవీన్‌గౌడ్, రంగుల శేఖర్ పాల్గొన్నారు.

రాజిరెడ్డినగర్ శ్రీ షిర్డీసాయిబాబ దేవాలయంలో అన్నదానం

సైదాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్ రాజిరెడ్డి నగర్ కాలనీలోని శ్రీ షిర్డీసాయి బాబ దేవాలయంలో గురువారం చంపాపేట ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బచ్చు మహేష్ గుప్త ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం చేయడం వల్ల ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుండ విజయరాములు గుప్త, ఊరె రవీందర్ గుప్త, సిహెచ్ నరేష్, కె.సుదర్శన్, దాచేపల్లి శ్రీనివాస్ గుప్త, సోమ శ్రీనివాస్ గుప్త, జూలూరు చంద్రశేఖర్ గుప్త, ముప్పారపు లత, గుండ విజయలక్ష్మి, ఆలయ చైర్మన్ అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.